## రాహుల్‌కు నోటీసులా?

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక






సూర్యాపేట | మంగళవారం | 12-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:143 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బనకచర్ల ప్రాజెక్టును
# అడ్డుకుంటాం..
### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



- సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఫిర్యాదుతో బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు నిలిచిపోయాయన్న భట్టి
- రాయలసీమ ఎత్తిపోతల పథకాల వల్ల 25 రోజుల్లో శ్రీశైలం డ్యామ్ ఖాళీ అవుతుందన్న భట్టి
- రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ ప్రభుత్వం నిలిపివేయాలన్న భట్టి

ఆగస్టు11,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లుతుందని, కాబట్టి ఆ ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం కూడా ఏపీ ప్రభుత్వం నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదుతో బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు నిలిచిపోయాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు గ్రామ సమీపంలోని వైరా నదిపై రూ.630 కోట్లతో నిర్మించనున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీ పోరిక బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి నిన్న భట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టులను సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకాల ద్వారా ఏపీ ప్రభుత్వం రోజుకు 11 టీఎంసీల నీటిని ఆంధ్రాకు తరలిస్తే 25 రోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టు ఖాళీ అవుతుందని, దీని వల్ల నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.

## తుర్కియేలో భారీ
# భూకంపం

- తుర్కియే వాయువ్య ప్రాంతంలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైన తీవ్రత
- ఈ ఘటనలో ఒకరు మృతి, 29 మందికి గాయాలు
- కుప్పకూలిన 16 భవనాలు.. ఇస్తాంబుల్‌లోనూ ప్రకంపనలు



ఆగస్టు11,(నిజం చెపుతాం) వాయువ్య తుర్కియేలో ఆదివారం సాయంత్రం భారీ భూకంపం సంభవించింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఒకరు మృతి చెందగా, మరో 29 మంది గాయపడ్డారు. భూకంప తీవ్రతకు 16 భవనాలు కుప్పకూలినట్లు తుర్కియే అంతర్గత వ్యవహారాల మంత్రి అలీ యెర్లికాయ వెల్లడించారు. దేశంలోని అతిపెద్ద నగరమైన ఇస్తాంబుల్‌తో సహా పలు ప్రావిన్సులలో భూప్రకంపనలు సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

## రేవంత్ రెడ్డికి
# హైకోర్టులో ఊరట

- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు
- 2019 అక్టోబర్ లో సూర్యాపేట జిల్లాలో రేవంత్ పై కేసు నమోదు
- కేసును కొట్టివేస్తూ తీర్పును వెలువరించిన హైకోర్టు

హైదరాబాద్,ఆగస్టు11,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2019 అక్టోబర్ లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పరిధిలో ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారంటూ రేవంత్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ఆ కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో రేవంత్ పిటిషన్ పై ధర్మాసనం పలుమార్లు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలను విన్న హైకోర్టు కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.



## మధ్యాహ్న భోజన పథకాన్ని
# అక్షయపాత్రకు ఇవ్వొద్దు
### కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత

- హన్మకొండలో సురేఖ ఇంటి ముందు మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన
- సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు యత్నం




## రాహుల్ గాంధీకి కర్ణాటక సీఈవో
# నోటీసులు

- ఓటర్ల జాబితాలో లోపాలపై ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ
- ఆరోపణలపై విచారణ జరిపేందుకు సంబంధిత పత్రాలు అందజేయాలన్న కర్ణాటక సీఈవో
- తమ విచారణలో సుకున్ రాణి అనే మహిళ ఒక్కసారే ఓటు వేశారన్న సీఈవో




## ఢిల్లీలో హైటెన్షన్...
# రాహుల్ గాంధీ అరెస్ట్
### ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురు అరెస్ట్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు




న్యూఢిల్లీ,ఆగస్టు11,(నిజం చెపుతాం)పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.

## ఎయిర్ ఇండియా విమానంలో
# హైటెన్షన్

- గంటపాటు లోపలే చిక్కుకున్న ప్రయాణికులు
- ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరిన ఎయిర్ ఇండియా విమానం
- ల్యాండింగ్ తర్వాత తెరుచుకోని డోర్
- ఎమ్మెల్యే సహా 160 మంది ప్రయాణికులు గంటపాటు లోపలే
- సాంకేతిక లోపమే కారణమన్న ఎయిర్‌లైన్స్
- ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన, గందరగోళం
- చివరకు అందరినీ సురక్షితంగా దించిన సిబ్బంది




## ఈడీ ఆఫీసుకు చేరుకున్న రానా

- నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం కేసులో విచారణ
- తొలిసారి నోటీసులు పంపగా గడువు కోరిన రానా
- ఈ కేసులో ఇప్పటికే ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ హాజరు



హైదరాబాద్,ఆగస్టు11,(నిజం చెపుతాం) బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసుకు సంబంధించి ప్రముఖ హీరో దగ్గుబాటి రానా ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. యాప్ ల ప్రమోషన్లకు సంబంధించి అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై ఆరా తీస్తున్నారు. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ మొదటిసారి నోటీసులు పంపగా.. ముందస్తుగా నిర్ణయించిన పనుల వల్ల హాజరుకాలేనని, తనకు కొంత సమయం ఇవ్వాలని రానా అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణ తేదీని ఈ రోజుకు మార్చుతూ ఈడీ అధికారులు రెండోసారి సమన్లు జారీ చేశారు.

## గాజాలో మీడియా టెంట్‌పై
# ఇజ్రాయెల్ దాడి
### ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టుల మృతి

- గాజాలోని అల్-షిఫా ఆసుపత్రి వద్ద ప్రెస్ టెంట్‌పై ఇజ్రాయెల్ దాడి
- మృతుల్లో ఒకరిని ఉగ్రవాదిగా ప్రకటించిన ఇజ్రాయెల్
- లక్షిత దాడిని తీవ్రంగా ఖండించిన అంతర్జాతీయ జర్నలిస్టుల సంఘాలు
- చనిపోవడానికి ముందు జర్నలిస్ట్ అనస్ అల్-షరీఫ్ భావోద్వేగ పోస్ట్
- గాజా యుద్ధంలో ఇప్పటివరకు 200 మంది మీడియా సిబ్బంది మృతి




## డిప్యూటీ సీఎం పదవితో
# సంతోషంగానే ఉన్నాను

- ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి




## డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక
# ప్రకారం ముందుకెళ్తాం

- బీసీ రిజర్వేషన్లపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదు
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సిట్ చూసుకుంటుంది
- మూసీ రివర్ ఫ్రంట్ పై సమీక్షిస్తా
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



# రాహుల్ గాంధీకి కర్ణాటక సీఈవో నోటీసులు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) నోటీసులు జారీ చేశారు. భారత ఎన్నికల వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపుతూ ఇటీవల రాహుల్ గాంధీ తీవ్రస్థాయి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కర్ణాటకలో ఒక మహిళా ఓటరు రెండుసార్లు ఓటేశారంటూ రాహుల్ ఆరోపణలు చేశారు.దీనిపై కర్ణాటక సీఈవో స్పందిస్తూ, ఆ ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్‌కు సూచించింది. మరోవైపు, ఎన్నికల సంఘం కూడా ఓట్ల చోరీ ఆరోపణలపై డిక్లరేషన్ సమర్పించాలని లేదా తప్పుడు ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణ చెప్పాలని మరోసారి కోరింది.ఇటీవల రాహుల్ గాంధీ తన ప్రజెంటేషన్‌లో చూపిన పత్రాలు ఎన్నికల కమిషన్ రికార్డుల నుంచి సేకరించినట్లుగా చెప్పారు. అలాగే పోలింగ్ అధికారి ఇచ్చిన రికార్డుల ప్రకారం శుకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు.అయితే, తమ విచారణలో ఆమె ఒక్కసారే ఓటు వేశానని చెప్పారని కర్ణాటక సీఈవో పేర్కొన్నారు. ఆమె రెండుసార్లు ఓటేశారంటూ ప్రజెంటేషన్‌లో చూపిన టిక్ మార్క్ పత్రాలు కూడా పోలింగ్ అధికారి జారీ చేసినవి కావని వెల్లడైందన్నారు. కాబట్టి, ఆరోపణలకు సంబంధించిన పత్రాలను అందించాలని, తద్వారా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టవచ్చని రాహుల్ గాంధీకి జారీ చేసిన నోటీసులో కర్ణాటక సీఈవో పేర్కొన్నారు.

# డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ప్రకారం ముందుకెళ్తాం

మేడిగడ్డ వద్దనీటి నిల్వ ఉంచవచ్చా, ఉపయోగించుకోవచ్చా అనే అంశంపై డ్యాం సేఫ్టీ అథారిటీవారు నిర్ధారణ చేసినవిధంగా ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని, ఈ అంశంపై బీఆర్ఎస్ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు( అన్నారు. సోమవారం కరీంనగర్ లో సుడా నూతన కార్యాలయ భవన శంకుస్థాపన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంలతో కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో మేడిగడ్డ(లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామన్నారు.మా మేనిఫెస్టోలోనే కాళేశ్వరంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ చేస్తామని చెప్పామని, కమిషన్ వేశామని, కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చించిన తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజ్యాంగ వ్యవస్థలపై మాకు నమ్మకం ఉందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను శాసనసభలో ఆమోదించి గవర్నర్ కు పంపించామని, ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద, కేంద్రం వద్ద పెండింగ్లో ఉందన్నారు. బీజేపీకి చెందిన 8 మంది పార్లమెంట్ సభ్యులు బీసీ బిల్లును ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. ఇటు బీజేపీ కాని, అటు బీఆర్ఎస్ కాని బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని, జంతర్మంతర్ వద్ద మా నిరసన ధర్నాకు మద్దతు పలకలేదని పేర్కొంటూ ఈరోజు ఈ అంశంపై ప్రతిపక్షాలు మాట్లాడితే ప్రజలు నమ్మరన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో ముందుకెళ్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరిని విచారణకు పిలవాలనేది సిట్ అధికారులు నిర్ణయిస్తారని, మాకు సంబంధం లేదని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఎమ్మెల్యేలపై నిర్ణయం స్పీకర్ గారిదేనన్నారు. హైదరాబాద్, కరీంనగర్ ఇండస్ట్రియల్ కారిడార్ పై ప్రభుత్వం ముందుకెళ్తుందని, పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసే ఆలోచన చేస్తున్నామని, మధ్యలో ఆగిపోయిన మానేరు రివర్ ఫ్రంట్పై సమీక్ష జరిపి ముందుకెళ్తామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ కమిటీలు లేక ఇండ్ల పంపిణీ ఆగిపోయిన అంశంపై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం, ఇందిరమ్మ కమిటీల ఆధారంగా త్వరలోనే జరిపిస్తామని స్పష్టత ఇచ్చారు.

# గాజాలో మీడియా టెంట్‌పై ఇజ్రాయెల్ దాడి..

గాజాలోని అల్-షిఫా ఆసుపత్రి సమీపంలో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఐదుగురు అల్ జజీరా జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రి ప్రధాన ద్వారం వెలుపల మీడియా ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన టెంట్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు అల్ జజీరా నెట్‌వర్క్ ఆదివారం ప్రకటించింది.ఈ ఘటనలో తమ ప్రతినిధులు అనస్ అల్-షరీఫ్ (28), మహమ్మద్ ఖ్రీఖేతో పాటు కెమెరామెన్లు ఇబ్రహీం జహర్, మహమ్మద్ నౌఫల్, మోమెన్ అలివా మరణించినట్లు అల్ జజీరా ఒక ప్రకటనలో తెలిపింది. తమ సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే లక్ష్యం చేసుకుని ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిందని తీవ్రంగా ఆరోపించింది.ఉగ్రవాదిని లక్ష్యం చేసుకున్నామన్న ఇజ్రాయెల్ ఈ దాడిని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ధ్రువీకరించింది. అయితే, తాము అల్ జజీరా జర్నలిస్ట్ అనస్ అల్-షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, అతను జర్నలిస్టు ముసుగులో ఉన్న ఒక 'ఉగ్రవాది' అని పేర్కొంది. హమాస్ ఉగ్రవాద సంస్థలో షరీఫ్ ఒక సెల్‌కు నాయకత్వం వహించాడని, ఇజ్రాయెల్ పౌరులు, సైనికులపై రాకెట్ దాడులకు బాధ్యత వహించాడని ఐడీఎఫ్ ఆరోపించింది.జర్నలిస్ట్ చివరి పోస్ట్ చనిపోవడానికి ముందు అనస్ అల్-షరీఫ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్) లో గాజా నగరంపై ఇజ్రాయెల్ దాడులు తీవ్రతరం అయ్యాయని పోస్టులు చేశారు. ఆయన మరణించినట్లు వార్తలు వచ్చిన తర్వాత, అతని ఖాతా నుంచి ఒక పోస్ట్ ప్రచురితమైంది. "నా ఈ మాటలు మిమ్మల్ని చేరితే, నన్ను చంపి నా గొంతును నొక్కడంలో ఇజ్రాయెల్ సక్సెస్ అయిందని తెలుసుకోండి" అని అందులో ఉండటం పలువురిని కదిలించింది.

# కొండా సురేఖ ఇంటి ముందు ఉద్రిక్తత

హన్మకొండలోని మంత్రి కొండా సురేఖ ఇంటి ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని డిమాండ్ చేస్తూ వారు నిరసనకు దిగారు. అక్షయపాత్రకు మధ్యాహ్న భోజన పథకాన్ని కేటాయించే ప్రతిపాదనను విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ నిర్ణయం కారణంగా మధ్యాహ్న భోజన పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రతిపాదనను విరమించుకోకపోతే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే 8 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. సురేఖ ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకుని, చెదరగొట్టారు.

# ఎయిర్ ఇండియా విమానంలో హైటెన్షన్..

యిర్ ఇండియా విమానంలో ప్రయాణికులకు ఊహించని చేదు అనుభవం ఎదురైంది. ఢిల్లీ నుంచి రాయ్‌పూర్ చేరుకున్న విమానం ల్యాండ్ అయ్యాక డోర్ తెరుచుకోకపోవడంతో, ఓ ఎమ్మెల్యే సహా సుమారు 160 మంది ప్రయాణికులు గంటకు పైగా విమానంలోనే చిక్కుకుపోయారు. ఈ ఘటన ఆదివారం రాత్రి రాయ్‌పూర్‌లోని స్వామి వివేకానంద విమానాశ్రయంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది.వివరాల్లోకి వెళితే.. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 2797 విమానం ఆదివారం రాత్రి 8:15 గంటలకు ఢిల్లీలో బయలుదేరి, రాత్రి 10:05 గంటలకు రాయ్‌పూర్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది. అయితే, ల్యాండింగ్ అనంతరం విమానం డోర్ తెరుచుకోవడంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. ఈ విమానంలో బిలాస్‌పూర్ జిల్లా కోట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అటల్ శ్రీవాస్తవ కూడా ఉన్నారు.దాదాపు గంటపాటు విమానం డోర్లు తెరుచుకోకపోవడం, సిబ్బంది నుంచి సరైన సమాచారం లేకపోవడంతో ప్రయాణికుల్లో ఆందోళన మొదలైంది. అదే సమయంలో విమానంలో పవర్ సప్లై కూడా నిలిచిపోవడంతో వారి భయం రెట్టింపైంది. "కొంతసేపటి వరకు సిబ్బంది నుంచి ఎలాంటి సమాచారం లేదు. ఇటీవల జరిగిన విమాన ప్రమాదాల నేపథ్యంలో అందరం చాలా ఆందోళనకు గురయ్యాం" అని ఓ ప్రయాణికుడు తన ఆవేదనను వ్యక్తం చేశారు.జ

# డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నాను

తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమేనని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

# రోహిత్ శర్మ గ్యారేజీలోకి కొత్త కారు..

టీమిండియా వన్డే కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ కార్ల కలెక్షన్‌లో మరో కొత్త లగ్జరీ కారు చేరింది. ఇటీవల ముంబైలో ఎరుపు రంగు లంబోర్గినీ ఉరుస్ ఎస్ఈ మోడల్‌ను ఆయన కొనుగోలు చేశాడు. అయితే, అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న విషయం కారు కాదు, దాని ఫ్యాన్సీ నంబర్ ప్లేట్. ఆ నంబర్ వెనుక రోహిత్ కుటుంబానికి, క్రికెట్‌కు ఉన్న బలమైన బంధం దాగి ఉంది.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం

వలిగొండ ఆగస్టు 11 (నిజం చెపుతాం) బట్టలు ఆరేసుకునే దండెం వైరు అనుకుంటే పొరపాటే చేతికి అందేంత ఎత్తులో ఉన్న కరెంటు తీగ అది. ఎప్పుడు తెగి కింద పడుతుందోనని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో కూచిమల్ల నాగేష్ అనే రైతు పొలంలో ఈ దృశ్యం కనిపిస్తుంది. రెండు కరెంటు స్తంభాల మధ్య వేలాడుతున్న విద్యుత్ వైర్ గురించి గత నెల రోజుల నుండి స్థానిక లైన్మెన్ కు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొలం దున్నకముందు నుండి విద్యుత్ అధికారులకు చెపుతున్నా ఇప్పుడు వరి నాటు వేసి నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు సమస్య పరిష్కరించకపోవడానికి కారణాలేంటో, ఇంత నిర్లక్ష్యం ఎందుకో రైతుల ప్రాణాలు అంటే లెక్కలేదా? విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలన్నారు.



ఇప్పటికైనా ఏ ప్రమాదం జరగక ముందే ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులు వలిగొండ ఏఈ ని కోరుతున్నారు.

# బాలికల గురుకుల పాఠశాల విద్యార్థుల వసతి గృహాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి





చౌటుప్పల్,ఆగస్టు11 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారిగడ్డ తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల వసతి గృహాలను మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి తిరిగి పరిశీలించారు.హాస్టల్ రూమ్స్ తిరిగి, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా అని చూశారు.విద్యార్థులు బస చేసేటువంటి రూములను పరిశీలించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రిన్సిపాల్ స్మిత కు వివరించారు.ఈ సందర్భంగాప్రిన్సిపాల్ స్మిత కమిషనర్ కు 650,మంది విద్యార్థులకి (స్కావెంజర్స్) పారిశుద్ధ్య కార్మికులు ఒక్కరే ఉన్నందున్న శుభ్రత పాటించడంలో ఇబ్బంది జరుగుతుంది అని తెలిపారు. తక్షణమే కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి స్పందించి సిఎస్ఆర్ ద్వారా సేవలు వినియోగించుకొనుటకై పారిశుద్ధ కార్మికులను నియమించుకోవాల్సిన అవసరం ఉండడంతో దివీస్ యాజమాన్యం వారితో మాట్లాడారు.వారు సానుకూలంగా స్పందించి పారిశుద్ధ కార్మికులను కేటాయిస్తామని తెలిపారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి

చౌటుప్పల్,ఆగస్టు11 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బంగారిగడ్డ తెలంగాణ బాలికల గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలోజాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ వేడుక ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.విద్యార్థులకు వారి చేతుల మీదుగా ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూచిన్న పురుగులు కొన్నిసార్లు మన కడుపులోకి చొరబడి ఇబ్బంది కలిగిస్తాయని అన్నారు.మనం చెప్పులు లేకుండా ఆడుకున్నప్పుడు లేదా చేతులు కడుక్కోవడం మరచిపోయినప్పుడు, పురుగుల గుడ్లు చేతి గొళ్ల ద్వారా మన శరీరంలోకి చేరుతాయన్నారుఈ గుడ్లు పురుగులుగా మారి, మనకు అనారోగ్యం కలిగిస్తాయన్నారు.నులిపురుగుల నిర్మూలనే ముఖ్యం,ఇది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. ఇక అలసట,బలహీనత ఉండదు.కడుపునొప్పి మరియు కుడుపు సమస్యలకు వీడ్కోలు చెప్పండి.ఇది మీకు పాఠశాలలో సూపర్ పవర్ ను ఇవ్వగలదు.క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయి, విద్యలో విజేతలుగా నిలిచి,క్రీడలలో మీ శక్తిని పెంచుకోని,కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలని విద్యార్థిలను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ ప్రత్యేకమైన రోజు గురించి మీ తల్లిదండ్రులకు చెప్పండి.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నాడు మిమ్మల్ని తప్పకుండా పాఠశాలకు



తీసుకురావాలని,పంపాలని వారికి గుర్తు చేయండి.మాత్ర బాగా పనిచేయడానికి దాన్ని బాగా నమలండి.పాఠశాలలో అందించిన పరిశుభ్రమైన నీటిని త్రాగండి.పాఠశాలలో మరియు పాఠశాల వెలుపల మీ స్నేహితులను ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవడానికి ప్రోత్సహించండిచేతులు కడుక్కోవడం మరియు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మీ పొట్టను సంతోషంగా ఉంచుకోండి.”ఆరోగ్యకరమైన పిల్లలు,ఆరోగ్యకరమైన దేశం”గా ఆదర్శంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్మిత,డాక్టర్ కాటంరాజు,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 11,12,13 తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు

**- జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు విద్యార్థులు లక్షలాది మంది హాజరై విజయవంతం చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 11(నిజం చెపుతాం)ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగస్టు 11, 12,13 తేదీల్లో భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తునమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. సోమవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల11నుండి13వ తేది వరకు భువనగిరిలో జరుగు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని వందలాది విద్యార్థులతోటి ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతోటి అధ్యయనం పోరాటం నినాదంతో 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ నాటి నుంచి నేటి వరకు విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల కోసం నికరంగా పోరాడుతున్న సంఘముగా,భగత్ సింగ్,రాజ్ గురు,సావిత్రిబాయి పూలే,చేగువేరా అంబేద్కర్ మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తున్నామని, కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకొచ్చి విద్యను పూర్తిగా కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందని రాష్ట్రంలో ప్రజాపాల పేరుతో అధికారులను వచ్చి 20 నెలలు గడుస్తున్న విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం పూర్తిగా విఫలమైంది పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో కాలయాపన



చేస్తా ఉన్నది రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్య పూర్తిగా ప్రైవేటీకరణ చేయడం జరుగుతా ఉన్నది ఈ తరుణంలోనే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్ఎఫ్ఐ నాయకత్వానికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,ఈ శిక్షణ తరగతులో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ నిర్వహించడం కోసం శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని,శిక్షణ తరగతుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యారంగా సమస్యల పరిష్కరించల కోసం ఒక భవిష్యత్తు కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతయని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,జిల్లా కమిటీ సభ్యులు నేహాల్,జగన్,ఉదయ్,నరేందర్,పట్టణ నాయకుడు మహేష్,సతీష్,కీర్తన,ఉమ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక హాస్పిటల్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**- సమగ్ర మహిళల ఆరోగ్య సేవే నాకు ముఖ్యం-**
**- డాక్టర్ శ్వేత ప్రియాంక**




చౌటుప్పల్,ఆగస్టు11 (నిజం చెపుతాం): మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్స అందించడమే లక్ష్యంగా డాక్టర్ శ్వేత ప్రియాంక చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కన ప్రియాంక హాస్పిటల్ ని మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రియాంక ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ శ్వేత ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేత ప్రియాంక మాట్లాడుతూఅధునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా,అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గత 5 సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్,ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని తెలిపారు. చిన్న కొండూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని,ఇది ప్రజలు గమనించగలరని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణ వ్యాప్తంగా శ్రీదీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు మరియు నిపుణులైన వైద్య సిబ్బంది,ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా చూస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక వారం పాటు ఉచిత ఓపిని చూడడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు,సందగళ్ళ విజయ సతీష్ గౌడ్,బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య,మాజీ చౌటుప్పల్ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ శ్వేత ప్రియాంక -సుధీర్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**




చౌటుప్పల్,ఆగస్టు11(నిజం చెపుతాం)ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అని,ప్రపంచంలో అత్యంత కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు,తాగు నీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్,టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్,రొండీ నరసింహ,బోయ అంకులు,దాసరి అంజయ్య,నీల బిక్షపతి,బెదరకోట యాదయ్య,దాసరి యాదయ్య,ఉబ్బు దర్శన్,దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకి దరఖాస్తు చేసుకోవాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్**



మునుగోడు ఆగస్టు 11 (నిజం న్యూస్): కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి టి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జూన్ 5 వరకు పట్టా పాస్ బుక్కు వచ్చినవారు ఇంతవరకు రైతు బీమా చేసుకోలేని రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలన్నారు. రైతు బీమా కి దరఖాస్తు చేసుకునే రైతులు దరఖాస్తు ఫారం తో పాటు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ లేదా తహసిల్దార్ చేసిన డిజిటల్ సంతకం డి ఎస్ పేపర్ రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, సమర్పించవలయునని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 13 ఆగస్టు 2025 వరకు, 8977765582 ఈ ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు...

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం.






నేరేడుచర్ల, ఆగస్టు 11(నిజం చెపుతాం న్యూస్): జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల పెంచికల్ దిన్న పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేరేడుచర్ల, సోమారం,దిర్శించర్ల, నందు తహసిల్దార్ సైదులు, ఎంపిడిఓ సోమ సుందర్ రెడ్డి ఎంఈఓ సత్యనారాయణరెడ్డి , మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యాధికారి నాగిని మెడికల్ ఆఫీసర్ సల్వాది శ్రీనివాస్ పెంచికల్ దిన్న వైద్యాధికారి సౌమ్యశ్రీ, ప్రభుత్వ , విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మధు, నరసయ్య, సునీత, పిహెచ్ యన్ ప్రమీల, ఎంపిహెచ్ఇవో విజయ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్నగర్ మండలం ఆగస్టు 11 నిజం చెపుతాం ( రూరల్)
హుజూర్నగర్ మండలం లింగగిరి రైతు వేదికలు ఈరోజు జరిగిన సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి ముస్తఫా మాట్లాడుతూ కొత్తగా పాస్ బుక్ వచ్చిన వారు అనగా జూన్ 5 వరకు పాస్ బుక్ పొందినవారు రైతు బీమాకు అప్లై చేసుకోవలెను అలాగే ఇంతకుముందు చేసుకొని వారు కూడా ఇప్పుడు చేసుకోవాలని కోరినారు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆగస్టు 13వ తేదీ లోపు దరఖాస్తు రైతు పట్టాదారు పాసుబుక్ ఎమ్మార్వో గారి డిజిటల్ సంతకం అయిన డిఎస్ఆర్ పేపర్ రైతు ఆధార్ జిరాక్స్ నామినే ఆధార్ జిరాక్స్ ఆగస్టు 14 1966 నుండి ఆగస్టు 14 న 2007 మధ్యలో జన్మించిన వారు దీనికి అర్హులు కావున ఈ పేపర్ నుండి తీసుకొని ఈ వ్యవసాయ శాఖ కార్యాలయం నందు నమోదు చేసుకోవాలి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

# మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డులో తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం



నేరేడుచర్ల, ఆగస్టు 11(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ 71వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 11.08.2025 సోమవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 01వ వార్డులోని పాత నేరేడుచర్ల నందు తడి చెత్త మరియు పొడి చెత్త మీద అవగాహన మరియు ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించి, డెంగ్యూ %ౘ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. 05వ వార్డులోని నర్సయ్యగూడెం బిసి కాలనీ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సి. ఐ. జి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్. పి లు సర్వే నిర్వహించటం జరిగినది. 01వ వార్డులోని పాత నేరేడుచర్ల నందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మేనేజర్ జి.శ్రీనివాస రావు కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సంఘ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం విజయవంతం



హుజూర్ నగర్ ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ ఆగస్టు 11 నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ అంగన్వాడి , ప్రాథమిక, ఉన్నతపాఠశాలలతో పాటుగా జూనియర్ కళాశాల యందు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను మింగించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకి చేరినప్పుడు రక్తంలో చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారనీ ఆకలి మందగిస్తుందని,ఇవి పేగులను ఆవాసంగా మార్చుకొని వేల సంఖ్యలో గుడ్లు పెట్టి మల విసర్జన ద్వారా బయటకొచ్చి మట్టిలో కలిసిపోయిన గుడ్లు తీవ్ర వాతావరణాన్ని సైతం తట్టుకొని ఏండ్లతరబడి అలాగే ఉంటాయన్నారు. నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు వారికి అరమాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగించడం జరుగిందని తెలియజేశారు. ఈరోజు మింగనటువంటి వారికి తిరిగి ఆగస్టు 18న మాపప్ డే కార్యక్రమం ద్వారా మింగించనున్నట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పబ్లిక్ నర్సింగ్ అధికారి సూర్జహాన్ బేగం ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, సూపర్వైజర్ పద్మఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాసు రాజశేఖర్ ఆశాసీతఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- సిఐ చరమందరాజు**



హుజూర్ నగర్ ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ఆలయ ప్రాంగణాలలో రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు
జాతరలో డిజెల నిర్వహణకు పూర్తి నిషేధంహుజూర్ నగర్ పట్టణంలో త్వరలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని సిఐ చరమందరాజు కోరారు. సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టరాదని చెప్పారు. జాతరలో డిజెలకు అనుమతి లేదని అన్నారు. జాతర కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులకు తెలిపారు.

# మూడో వార్డులోవన మహోత్సవ కార్యక్రమం విజయవంతం



హుజూర్ నగర్ ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటికొక మొక్కని నాటి భవిష్యత్తు తరాలకి నీడనందిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, దీనిలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని చెప్పి ఈ సందర్భంగా లిమాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో మూడో వార్డు ఆఫీసర్ పోల గాని అశోక్ ఆర్ పి మంజుల మున్సిపాలిటీ ఉద్యోగులు విజయ,జవాన్ వెంకటేశ్వర్లు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# భార్గవి పిళ్ళై పాటల హోరుతో మార్మోగిన అపర్ణా నియో మాల్

శేరిలింగంపల్లి,ఆగస్టు 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాదు లోని నల్లగడ్డ అపర్ణ నియో మాల్లో జరుగుతున్న నియో షాపింగ్ ఫెస్టివల్లో తొలిసారిగా ఒక సెలబ్రిటీ కార్యక్రమం జరిగింది. ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ భార్గవి పిళ్ళై తన పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఆమె లైవ్ పర్ఫార్మెన్స్ చూడటానికి వచ్చిన వందలాది మంది అభిమానులతో మాల్ మొత్తం సందడిగా మారిపోయింది. పాటలు, డ్యాన్స్లతో షాపింగ్ ఫెస్టివల్ మరింత కళను సంతరించుకుంది. ఆగస్టు 17 వరకు జరిగే ఈ ఫెస్టివల్లో షాపింగ్ చేసేవారికి బంపర్ ఆఫర్లు, లక్కీ డ్రాలు ఉన్నాయి. ₹1,000 అంతకంటే ఎక్కువ షాపింగ్ చేసినవాళ్లు లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. ఇక ముందు కూడా ఈ షాపింగ్ ఫెస్టివల్లో ఎన్నో ఆసక్తికరమైన కార్యక్రమాలు జరగనున్నాయి. ఆగస్టు 14-15 తేదీల్లో జానపద నృత్యాల ఫెస్టివల్ (ఫోక్ డాన్స్ ఫెస్ట్), ఆగస్టు 16న అద్భుతమైన శాండ్ ఆర్ట్ ప్రదర్శన (సండ్ ఆర్ట్ పెర్ఫార్మెన్స్) వంటివి ఈ ఈవెంట్లలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈసారి సిటీలో జరుగుతున్న అత్యంత డైనమిక్ షాపింగ్, ఎంటర్టైన్మెంట్ ఈవెంట్గా ఇది నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, ఆగష్టు 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బోనాల పండుగ ఉత్సవంలో పాల్గొన్న.. శేరిలింగంపల్లి కార్పొరేటర్. బోనాల పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, బాపునగర్ లలో నిర్వహించిన బోనాల ఊరేగింపులో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని అనంతరం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టెంపుల్ కమిటీ వారు కార్పొరేటర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాపునగర్, గోపినగర్ వాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆనందంగా బోనాల పండుగ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... రైతులకు అమ్మవారి ఆశీర్వాదంతో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని ప్రార్థించినట్టు తెలిపారు. అనంతరం స్థానికవాసులు కార్పొరేటర్ జన్మదిన సందర్భంగా కేక్



కట్ చేపించి బీ లేటెడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, హనుమాన్ యూత్ మహేష్ చారీ, సుధాకర్, రవి, ప్రభాకర్, రాజు, కృష్ణ, బ్రమ్మ చారీ, రంగస్వామి, రమేష్, ప్రవీణ్, దివాకర్ రెడ్డి, సైదులు, ప్రభాకర్ యాదవ్, సుమన్, శ్రీకాంత్, శ్రవణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# "హర్ ఘర్ తిరంగా" బీజేపీ రవి కుమార్ యాదవ్.





శేరిలింగంపల్లి, ఆగష్టు 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశం కోసం పోరాడిన , పోరాడుతున్న వారిని సన్మానించుకుందాం...రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి. ప్రతి డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర , ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలి...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు లింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు అన్ని ,డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆగష్టు 10 నుండి 15 వరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని జాతీయోత్సాహంతో నిర్వహించాలని కార్యకర్తలకు సూచిస్తూ తాను స్వయంగా కూడా పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నియోజవర్గ సీనియర్ నాయకులు జిల్లా, రాష్ట్ర, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా ,యువ మోర్చా మొదలగు వారు పాల్గొన్నారు.

# 90 ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..?

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ "షాకింగ్ కామెంట్స్"**

షాద్ నగర్ ఆగస్టు 11( నిజం చెపుతాం )అభివృద్ధిపై 90ఎంఎల్.. పాన్ పరాగాళ్ళు మాట్లాడితే ఎలా..?వాస్తవాలు తెలుసుకొని నాతో మాట్లాడితే నేను దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటాను.. ఏది పడితే అది మీడియా ముందు మాట్లాడుతుండటం అది వారి అవివేకమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ షాకింగ్ కామెంట్స్ చేశారు. సోమవారం ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరై విద్యార్థుల సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా హైస్కూల్ భవన దుస్థితిపై ఎమ్మెల్యే శంకర్ మాట్లాడాల్సి వచ్చింది. ఆయన మాట్లాడుతూ.. 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు అభివృద్ధిపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కొందరు నాయకులు రోడ్లు వేసి డబ్బులు దండుకొని ఆ తర్వాత అభివృద్ధిని పక్కకు జరిపారని అన్నారు. డబ్బులు ముఖ్యం కాదని విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంత అభివృద్ధి ముఖ్యమని అన్నారు. ఫరూక్ నగర్ హైస్కూల్ అభివృద్ధి కోసం ఎవరు ఏం చేశారో తనకు తెలుసని అన్నారు. కొందరు గొప్ప గొప్ప మాటలు చెప్పి ఆ పూట గడుపుకుంటారని ఈ హైస్కూల్ ఇంత దుస్థితికి కారణం ఎవరని ప్రశ్నించారు. పాఠశాల భవనాన్ని కూల్చి అభివృద్ధిని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మార్చిన 90 ఎంఎల్.. పాన్ పరాగ్గాళ్ళు మీడియా ముందు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందు సరైన చర్చ పెడితే తాను స్పందిస్తానని అల్లరి చిల్లరిగాళ్ళ మాటలకు తానేమి స్పందించబోనని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, పాఠశాల భవనం, కాంపౌండ్ వాల్, పాఠశాలకు మంచి సీసీ రోడ్డు అనేక కార్యక్రమాలను



చేపడుతున్నామని అన్నారు. తను కొంతమంది దాతల సహకారం, మరి సొంత డబ్బులతో కళాశాల నిర్మాణం చేపట్టానని ఇంకా మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని నాతో పోటీపడి ఎక్కడైనా విద్యార్థుల కోసం అయినాచోట కళాశాల నిర్మించాలని, లేదా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే శంకర్ సవాల్ విసిరారు. ఉచితంగా సలహాలు ఇచ్చి విమర్శలు చేస్తే సరిపోదని సూచించారు. ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందరూ ఏకమై మంచి ఫర్నిచర్ క్రీడా సామాగ్రి అందజేసేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలు ఏనాడు హై స్కూల్ అభివృద్ధిని పట్టించుకున్న పాపన్న పోలేదని అన్నారు. ఈ సందర్భంగా వెదవలు పనికిమాలిన సన్యాసులు అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో కొందరి తీరుపై ధ్వజమెత్తారు. పాఠశాల దుస్థితి గురించి అధ్యాపకులు తన వద్దకు గోడు వెళ్ళబోసుకుంటే ఈ పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఆదర్శవంతమైన పాఠశాలగా దీనిని నిర్మించేందుకు తన సిద్ధంగా ఉన్నానని తన కార్యకర్తలు నాయకులు పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారని ప్రకటించారు..ా

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రత్యూష మేడం కు గొప్ప సన్మానం







తల్లాడ ఆగస్టు 11 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం తల్లాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో గత కొంతకాలంగా కల్లూరు మండలం చెన్నూరు హాస్పిటల్ లో డాక్టర్ ప్రత్యూష రోగులపట్ల ఎన్నో మన్నాళ్ళ పొంది తల్లాడ మండలం తల్లాడ గవర్నమెంట్ హాస్పిటల్ కు నూతనంగా వచ్చినటువంటి డాక్టర్ ప్రత్యూష మేడంకి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు డాక్టర్ తేల్లూరి చిన్న యేసు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుడిపల్లి రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి డాక్టర్ ప్రత్యూష శాలువాతో సన్మానించడం జరిగినది డాక్టర్ వృత్తి పట్ల విధినిర్వహణలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి అని చెప్పడం జరిగినది అదేవిధంగా ఈరోజు ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం ఉపాధి పని పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి టయానికి పంపించే విధంగా పనిచేయించాలి వారికి సరైన టైంలో జీతాలు వచ్చే విధంగా అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలి అని చెప్పడం జరిగినది అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ మాణిక్యం మేడం తో మొక్కల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నయి అని చెప్పడం జరిగినది

# పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, ఆగష్టు 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 15 కోట్ల 83 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.. వెంకట్ రెడ్డి కాలనీ, బృందావనం కాలనీ, పాపిరెడ్డి నగర్, సుదర్శన్ నగర్ కాలనీ, భాగ్య లక్ష్మి నగర్ ఫేస్-2, శిల్పా గార్డెన్స్, వెంకటేశ్వర కాలనీ, సెంట్రల్ పార్క్ ఫేస్ - 2, కామ్లెట్ కాలనీ, శ్రీ మారుతీ నగర్, సీఎంసీ లేఔట్, ఇందిరానగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు కల్వెర్ట్, బాక్స్ డ్రైన్ మరియు ఆర్ సీసీ బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాము,




స్లవీడీసీ ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సుదర్శన్ నగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, ఇందిరానగర్ కాలనీ ప్రెసిడెంట్ అఫ్జల్ తదితర కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే అదినారాయణ

భద్రాచలం ఆగస్టు 11(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అశ్వారావుపేట నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే,జారే అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేసుకొని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం అశ్వారావుపేట క్యాంప్ కార్యాలయంలో 13,15000 లక్షల పదిహేను వేల రూపాయలు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు..ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్



రాజానర్సింహా గార్లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పాఠశాలలో ఫ్యాన్లు విరిచేసిన దుండగులు

**- గంట్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో దారుణం ఇది రెండోసారి**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆగస్టు 11 (నిజం చెపుతాం )బీ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో కొందరు గుంత తెలియని దుండగులు మళ్లీ పాఠశాల సంబంధించిన సీలింగ్ ఫ్యాన్లను విరిచేశారు. గత మూడు రోజులుగా వరుసగా సెలవులు రావడంతో పాఠశాల భవనం మూసివేశారు. అయితే యధా ప్రకారం సోమవారం పాఠశాలను తెరిచి చూడగా ఫ్యాన్ లను విరిచేశారు. ఈ సంఘటన రెండవది కావడం గమనార్హం. గతంలో ఇదే మాదిరిగా ఫ్యాన్లను ధ్వంసం



చేశారు. మళ్లీ అదే ఘటనను పునరావృతం చేస్తూ ఆకతాయిలు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు అర్థం కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు చదువుకునే మంచి విద్యార్థులు నేర్చుకునే ఇలాంటి విద్యాలయాలపై అసాంఘిక శక్తులు సాగిస్తున్న దుర్మార్గమైన చర్యలను ఖండించాలని అదేవిధంగా ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గంట్లవెల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఫ్యాన్లను బలవంతంగా విరిచేసినట్లు చేతుల ఆనవాళ్లు ఫ్యాన్లపై కనిపిస్తున్నాయి..

# బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపాలి

**- కుంట్ల గూడెం హెడ్మాస్టర్ ఎండి ముజీబ్ అహ్మద్**

చౌటుప్పల్,ఆగస్టు11 (నిజం చెపుతాం): బడి ఈడుకు వచ్చిన ప్రతి ప్రతి బాల బాలికలను తప్పనిసరిగా బడికి పంపాలని చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామ పరిధిలోని పద్మా నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ఎండి ముజీబ్ అహ్మద్ అన్నారు.బీహార్, ఝార ండ్,చాత్తిస్గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికుల పిల్లలను సోమవారం స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.జంగా చారి,స్కోప్ సోషల్




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయ నందు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్

ల్లాడ ఆగస్టు 11 (నిజం చెబుతాం) ఈరోజు సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగా స్టేట్ అధ్యక్షులు డాక్టర్ తేలూరి చిన్న ఏసు అదే విధంగా గత రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం ఏ ఏ పథకాలు మాన్ పోస్టులో పెట్టారు ఆ పథకాలపై అసెంబ్లీకి వెళ్లి సత్తుపల్లి నియోజకవర్గానికి ముందుగా ఆ పథకాలను అమలు చేసిన వ్యక్తి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సన్న బియ్యం ఉచిత కరెంటు ఫ్రీ బస్సు రైతు బీమా రైతు బంధు రుణమాఫీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు యొక్క ప్రభుత్వంలో ముందుగా తెచ్చిన వ్యక్తి మన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమై దయానంద్ అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నాం ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గుడిపల్లి రమాదేవి మరియు



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ బుక్య జ్యోతి కూడా యొక్క జన్మదిన వేడుకల్లో పాల్గొనడం జరిగినది హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షు

# భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు..





**- వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు**
**- గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురి ఆకట్టుకున్నాయి**
**- సెల్ఫీలతో పలువురు భక్తులు పోటీపడ్డారు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11(నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవస్థానం సెంట్రల్ పార్క్ ఏరియా బంగ్లాదేశ్ ఏరియా లక్ష్మీదేవి పల్లి మండలం లో వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త పల్ల రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా లేపాక్షి హెూటల్ వద్ద నుండి పూజా అనంతరం రథంపై కూర్చున్న అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా రైతు బజార్ రైల్వే స్టేషన్ మీదుగా గణేష్ టెంపుల్ లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వరకు బోనాలు సమర్పించడం కొరకు డీజే లకు నాట్యాలు చేస్తూ బయలుదేరిన భక్తులు. దారి పొడుగుతా వేషధారణలు పోతురాజుల నృత్యాలతో ఊరేగింపుగా శ్రీ పోచమ్మ అమ్మవారికి ఆలయ వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు చిన్ని సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ అమ్మవారు వనకన్యలు వారు చేసే నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వచ్చి నాట్యం చేసిన విధంగా కన్నులకు కట్టినట్టుగా వేషధారణలు పలువురి భక్తులను ఆకట్టుకున్నాయి. కిరణ్ మెగా ఈవెంట్ వారు ఈ బోనాల ఈవెంట్ ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవస్థాపక ఆలయ ధర్మకర్త రాజనర్సు మాట్లాడుతూ గంగమ్మ తల్లి నల్ల పోచమ్మ వానకన్యలు పోతురాజుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయని అంగరంగ వైభవంగా శ్రావణమాస బోనాల జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించినారని మైసమ్మ పెద్దమ్మ ఎల్లమ్మ వంటి పేర్లతో పిలిచే పోచమ్మ తల్లిని మహంకాళి అవతారంగా భావిస్తారని శ్రావణ మాసంలో పోచమ్మ తల్లికి మహిళా పక్షులు ఒక్కపొద్దు నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో పలువురు భక్తులు బోనాలు సమర్పించారని ఆలయ ధర్మకర్త రాజనర్సు అన్నారు.

# 4 వ నేషనల్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ విజేతలు






**- అసోసియేషన్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం ఆధ్వర్యంలో**
**- మణుగూరు శావోలిన్ కుంగ్ ఫు అకాడమీ విజేతలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంఆదివారం న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమి మరియు షాడోస్ కుంగ్ ఫు కరాటే అసోసియేషన్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం ఆధ్వర్యంలో 4వ నేషనల్ కుంగ్ ఫు %డ% కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో మణుగూరు శావోలిన్ కుంగ్ ఫు అకాడమీకి చెందినవారు పలు పథకాలను సాధించడంపై విద్యార్థుల తల్లితండ్రులు,మాస్టర్ రఫిక్ ఫాషా ఆనందం వ్యక్తం చేశారు. కట విభాగం లో ఈ. రామాన్ష్ జై(9), సాజిత్ పాషా(9) గోల్డ్ మెడల్స్ మరియు ఎం. సిరి స్పందన(13), బి. చెర్విక(8), కె. శాన్వి (9), కె. వేదేష్ (9), సిల్వర్ మెడల్స్ సాధించారు.స్పారింగ్ విభాగం లో ఎస్.కె. వహీద్(17), టి. నిత్యశ్రీ(10), యశస్వీ ప్రియ (10), ఆర్. చేతన్ (8) గోల్డ్ మెడల్ సాధించగా, కె. హర్షిత్(10), టి. మోక్షిత్ (8), ఆర్. హర్షిత్ నందు (13), కె. ఆశిష్(9) సిల్వర్ మెడల్స్ సాధించారు అందుకుగాను మాస్టర్ రఫిక్ పాషాని పలువురు అభినందించారు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులకు సన్మానం

ఇచ్చోడ ఆగస్టు 11,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో మాల సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా అధికారుల చే నియమితులైన ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఆక్ట్ విజిలెన్స్ మనీ టరింగ్ ఐండ్ల శశికాంత్ ను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అల్లూరి భూమన్న హాజరైనారు. అదేవిధంగా డి వి ఎం సి ,ఐండ్ల శశికాంత్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ల పై జరుగుతున్న అన్యాలను అక్రమాలను డి వి ఎం సి దృష్టికి తీసుకురావాలని కోరారు. అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరీ భూమన్న మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి మేనిఫెస్టోలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో 5 లక్షలకు బదులుగా ఎస్సీ ,ఎస్టీ లకు కు 6 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఎస్సీ ఎస్టీలో అత్యంత పేదలు ఉంటారు కాబట్టి వాళ్లకి 5 లక్షలు ఇల్లు కట్టడం ఇబ్బంది అవుతున్న సందర్భంగా వాళ్ళకి 6 లక్షలు ఇవ్వాలని చెప్పేసి అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తూ ఇప్పటికే మంజూరైన ఎస్సీ ఎస్టీలకు మంజూరైన ఇళ్లకు ఆరు లక్షల తక్షణమే ఇవ్వాలని కోరారు అలాగే జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందినటువంటి భూములను అన్య క్రాంతులకి గురై ఎస్సీ ఎస్టీ భూములను లేవట్లుగా మార్చి కబ్జాలు చేసి ఎస్సీ ఎస్టీలను మభ్యపెట్టి అక్రమంగా భూముల్ని లాక్కుంటున్నారు నిజమైన లబ్ధిదారులకు చెందాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాపు, రాజేశ్వర్ , రమేష్ రాకేష్, విట్టల్ ,క్రాంతి కుమార్ సంజీవ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**- ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి : జిల్లాఎస్పీ రోహిత్ రాజు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.ఈ నెల 15,16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు.ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు.ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు.ఇండ్లలో,కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కె టి పి ఎస్ నవభారత్, ఐటిసి బీటీపీఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో,గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ,డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# అర్హత గల రైతులు రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- కొత్త పట్టాదార్లు రైతు బిమా కు దరఖాస్తు చేసుకోండి**
**- రైతు బిమా ను సద్వినియోగం చేసుకోండి**
**- కొత్త దరఖాస్తు లకు ఆహ్వానం**
**- 13 వ తేదీ లోపు స్థానిక ఏఈ వో లకు అందజేయ్యాలి**



తలమడుగు ఆగస్టు 11( నిజం చెపుతాం ప్రతినిది) : ఇప్పటి వరకు రైతు బీమా లేని రైతుల నుంచి కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాధికారి ప్రమోద్ రెడ్డి తెలిపారు కొత్తగా పట్టాదారు పాసుబుక్లు పొందిన రైతులు ఈ రైతు భీమా ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సోమవారం తలమడుగు మండల కేంద్రం లోని రైతు వేదిక లో అర్హులు అయినా రైతులకు రైతు భీమా అప్లై చేశారు ఈ సంవత్సరము జూన్ 5 వ తేదీ నాటికీ కొత్తగా పాస్ బుక్స్ పొందిన రైతులు భీమా చేసుకోవాలని సూచించారు అలాగే వివిధ కారణాలు వల్ల అంతకు ముందు చేసుకొని రైతులు కూడా ఇప్పుడు అప్లై చేసుకోవాలని దీనికి సంబదించిన పట్టాదారు పాసుపుస్తకం బ్యాంకు ఖాతా ఆధార్ కార్డు లేదా ఏదయినా వ్యాలిడ్ గల డాకుమెంట్స్ రైతుతో పాటు నామినీ ఆధార్‌కార్డుల నకలు ప్రతులను నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఆయా గ్రామల వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని అలాగే చట్ట పరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలని తెలిపారు అయితే నూతన పట్టాదారు వయస్సు 59 సంవత్సరాల కంటే ఎక్కువ ఉంటే ఈ పథకం వర్తించదని ఈ పథకంలో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము ను ప్రభుత్వం అందింస్తుందని తెలిపారు

**సద్వినియోగం చేసుకోవాలి..**

**ప్రమోద్ రెడ్డి వ్యవసాయ అధికారి. తలమడుగు మండలం**

**రైతు బీమా గడువు పొడిగించడంతో అర్హులైన అన్న దాతలు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. సవరణలు ఉన్నవారు కూడా స్థానిక వ్యవసాయ కార్యాలయాల్లో సంప్రదించి దర ఖాస్తులు చేసుకోవాలి. అర్హులైన వారు కూడా కొందరు దరఖాస్తు చేసు కోవడం లేదు. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి.అలాగే నామినీ పేరు, రైతుల వివరాల్లో మార్పులు, చిరునామా, ఆధార్కార్డు, ఫోన్నెంబరు, బ్యాంకు ఖాతా తదితర వివరాల్లో మార్పులు చేసుకోవాలనుకున్న వారు సైతం స్థానిక వ్యవసాయ కార్యాలయాల్లో**

# బాధితున్ని పరామర్శించిన మండల బిఆర్ఎస్ నాయకులు

లోకేశ్వరం, ఆగస్టు 11 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మగ్గిడి బోజారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స చేసుకొని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ సోమవారం మండల బిఆర్ఎస్ నాయకులతో కలసి పరామర్శించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు , బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్ , మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి గారు,బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, నాయకులు అనిల్, ప్రకాష్, ప్రవీణ్ ఉన్నారు.



# గ్రీవెన్స్ డే కు అధికారులు ఉన్న ఫిర్యాదుదారులు లేరు

**- సమస్యలపై ప్రతి ఒక్కరూ గ్రీవెన్స్ డే ను ఉ పయోగించుకోవాలి**
**- తాసిల్దార్ బండ కవిత**

గరిడేపల్లి ఆగస్టు 11 (నిజం చెపుతాం)గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం సోమవారం 11 గంటలకు గ్రీవెన్స్ డే ఏర్పాటు కాగా మండల అధికారులు అన్ని శాఖల నుండి హాజరయ్యారు కానీ ఫిర్యాదుదారులు ఆర్జీ లు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి పెద్ద మండలం ఐన సమస్యలు లేవా ఉంటే అధిక సంఖ్యలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే ను ఎందుకు ఉపయోగించు కోక పోవడం, గ్రీవెన్స్ డే ఏర్పాటుపై అవగాహన లోపం వల్ల పలు గ్రామాలలో తెలియకపోవడమే దీనికి కారణం. దీనిపై వివరణ కోరగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కి ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు.



# బస్టాప్లో నీడ లేదు.. బస్సెక్కితే సీటు లేదు..



నాగారం ఆగస్టు11. నిజం చెపుతాం నాగారం సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం నుండి నిత్యం వందల మంది ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. కానీ కూర్చునేందుకు బస్టాండు లేదు, వానొచ్చిన, ఎండ కొట్టిన, పక్క షాపుల ముందు నిలబడాల్సిందే. గంటలకొద్ది నిరీక్షిస్తే వచ్చే బస్సును ఏక్కలేం. ఎక్కితే సీటు దొరికేది కష్టమేనని వృద్ధులు, ప్రయాణికులు, అసహనం వ్యక్తం చేస్తున్నారు

# కుమ్మరులు ఐక్యంగా ఉందాం... మన హక్కులను మనమే సాధించుకోవాలి.

**- దరిపల్లి ప్రవీణ్ కుమార్**
**- వీరవెల్లి గ్రామంలో నూతన కమిటీ ఎన్నిక**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 11(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని వీరవెల్లి గ్రామంలో కుమ్మరి సంఘ భవనము నందు సోమవారం వీరవెల్లి గ్రామ కమిటీకి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో–కన్వీనర్ ఓరుగంటి గోపాల్ పాల్గొన్నారు.భువనగిరి మండల కమిటీ కన్వీనర్ సిలివేరు నరసింహ కో–కన్వీనర్ ఏదునూరి నరేష్ గారి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారి పేర్లు వరుసగా అధ్యక్షులు సిలివేరు బాలరాజు,ఉపాధ్యక్షులు సిలివేరు వెంకటేశం,ప్రధాన కార్యదర్శి సిలివేరు నరేష్ కోశాధికారి సిలువేరు బాల నరసయ్య, సిలివేరు హరికృష్ణ మరియు సభ్యులు సిలివేరు మల్లేష్,సిలివేరు రమేష్,ఎదునూరి లక్ష్మయ్య,సిలువేరు వెంకటేశం తండ్రి చెన్నయ్య,సిలివేరు సురేష్,సిలివేరు వెంకటేష్ తండ్రి అంజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కుమ్మరులు ఐక్యంగా ఉండాలని మన హక్కులను మనమే సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో–కన్వీనర్ ఓరుగంటి గోపాల్ మరియు సిలువేరు గణేష్,సిలువేరు శ్రీకాంత్,సిలివేరు జగదీష్,సిలువేరు భాస్కర్,సిలువేరు కుమార్,సిలువేరు మహేష్,సిలువేరు భాస్కర్,ఎదునూరి కుమార్ గ్రామ కుమ్మరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో దొంగల హల్ చల్

హుజూర్నగర్ మండలం ఆగస్టు 11నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలోని బూరుగడ్డ రోడ్లు గత వారం రోజులుగా దొంగలు హల్ చల్ చేస్తున్నారని ఆ ప్రాంతవాసులు ఆపోతున్నారు గతవారం అనంత వీరబాబు మోటార్ సైకిల్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించకపోయారు గత రాత్రి షేక్ నాగుల్ మీరాకు చెందిన మేకపోతుల గొర్రెపోతులను దొంగలించి రోడ్డుపై సిద్ధంగా ఉంచిన వాహనంలో తరలించుకుపోయే ప్రయత్నంలో దొంగలు ఉండగా నాగుల మీరా కుటుంబ సభ్యులు అలిగిడి లేచి కేకల వేగా మూగజీవాల్లో అక్కడకక్కడే వదిలి దొంగలు వాహనతో సహా వడయించారు లేకపోతే షేక్ నాగుల మీదకు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లు ఉండేది దొంగలు హల్ చల్ చేస్తున్నందున దొంగతనాలు అరికట్టడానికి పోలీసులు రాత్రివేళ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి



పాలక వీడు ఆగస్టు 11 (నిజం చెబుతాం న్యూస్)ఉరేసుకొని వివాహిత మృతి చెందిన ఘటన పాలకవీడు మండలంలోని రావి పహాడ్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది..గ్రామానికి చెందిన బట్ట పవన్, కళాశ్రీ (20) దంపతులు..భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల కారణంగా ఇంట్లో ఉరి వేసుకున్నట్లు సమాచారం.. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.. డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది.. తమ కూతురిని భర్త పవన్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి కొట్టి చంపారని అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును 42 శాతంను అడ్డుకున్న బిజెపి కి పుట్టగతులు ఉండవు



నెల్లికంటి సత్యం ఎంఎల్సి మునుగోడు ఆగష్టు 11 (నిజం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుని అన్ని రాజకీయ పార్టీలు సమర్థించినవి ముస్లిం పేరుతో బిజెపి ఈ బిల్లును అడ్డుకోవడం బీసీలకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని అన్నారు. అనేక రాష్ట్రాలలో బిజెపి ముస్లింల కు రిజర్వేషన్ లు ఇస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో బీసీ పేరుతో అడ్డుకోవడం సరైనది కాదు. తరతరాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా బీసీలు నష్టపోతారు. అత్యధిక జనాభా గల బిసిలు ఉన్న రాష్ట్రం. ఈ రాష్ట్రంలో బండి సంజయ్ కిషన్ రెడ్డి లు బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు బీజేపీ పార్టీ ఈ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఎత్తివేయాలని పెద్ద ఎత్తున ప్రయత్నిస్తున్నారు. ఇలాగనే బిజెపి అవలంబిస్తే బీసీలు ఎస్సీలు ఎస్టీలు గ్రామాలలో అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలకు ఎలాంటి షరతులు లేకుండా బిల్లులు ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో ఇంకా లబ్ధిదారులు ఉన్నారని వారికి కూడా ఇండ్ల మంజూరు ఇవ్వాలని ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ఏఐవైఎఫ్, జిల్లా కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం, బండారు శంకర్, భీమనపల్లి రమేష్, లాలు, దయాకర్, పాండు తదితరులు పాల్గొన్నారు... తనంతరం.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గ్రామాల వారిగా పంపిణీ కార్యక్రమం జరిగింది

# మున్సిపాలిటీలో వంద రోజులు ప్రణాళిక భాగంగా మొక్కలు నాటిన కార్యక్రమం



హుజూర్నగర్ మండలం ఆగస్టు 11 నిజం చెపూతాం న్యూస్ హుజూర్నగర్ మండలం పురపాలక సంఘం కార్యాలయం సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు వందరోజుల ప్రణాళిక భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ నిర్వహించి మొక్కలు నాటు జరిగింది ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మునిసిపాలిటీలోని మొక్కలు నాటి హరితహారం లాగా మొక్కలు నాటి పచ్చదనం ఉండాలని కోరినారు ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘ మన హుజూర్నగర్ కావాలని ఇట్టి కార్యక్రమంలో మున్సిపాలిటీ సూపర్డెంట్ ఎం ప్రవీణ్ కుమార్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది మరియు సంఘం సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలి - నీలం పద్మ





ఆలేరు ఆగస్టు 11 (నిజం చెపుతాం) ఎన్నికల నోటిఫికేషన్ లోపు మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ నేతలు పనిచేయాలని సూచించారు.సోమవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ దివ్య విచ్చేశారు.నీలం పద్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు జిల్లా,మండల,గ్రామ, బ్లాక్, బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నిర్మించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళకు వివరించాల్సిన అవసరం ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం పది లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని సూచించారు.మహిళలు జనాభాలో సగభాగం ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబడి ఉన్నారని,స్థానిక సంస్థలలో 50% మహిళా ప్రతినిధులు ఉన్నట్లే శాసనసభ మరియు పార్లమెంటులో కనీసం 30% మహిళా సభ్యులు ఉండేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లాలో నామినేటెడ్ పదవుల్లో 50% స్థానాలను మహిళలకు కేటాయించాలని,కష్టపడి పనిచేసిన మహిళా నేతలను గుర్తించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి టికెట్లు ఇవ్వేలా కృషి చేస్తానని నీలం పద్మ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రటరీ కవిత వనజ రెడ్డి, జయ,బ్లాక్ అధ్యక్షులు స్వరూప రాణి,మాధవి,మండల అధ్యక్షులు,జిల్లా పి.రజిత, దీవ,ఎన్.రేణుక,స్వాతి,అనిత,చింతకింది రేణుక,భానుమతి,జ్యోతి,మండల,బ్లాక్,పట్టణ,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ చలమల కృష్ణారెడ్డి

**- ఒళ్ళు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు**
**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై వచ్చిరాని స్టేట్మెంట్లు ఇస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి**
**- సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకుడు**






సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు11,(నిజం చెపుతాం):కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని,స్థాయి తెలుసుకుని మాట్లాడితే మంచిదని చలమల కృష్ణారెడ్డి ని హెచ్చరించారు నారాయణపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.ఖబర్దార్ చలమల కృష్ణారెడ్డి అంటూ నినాదాలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించిన రాజగోపాల్ రెడ్డి గురించి ఇంకోసారి నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.తన మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఆపదలో ఉన్న వాళ్లని ఆదుకుంటూ కోట్ల రూపాయల సొంత నిధులతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థాయి ఎక్కడ,నీ స్థాయి ఎక్కడా అని ప్రశ్నించారు.నీ సొంత గ్రామం మల్లారెడ్డి గూడెం లోనే నీ గురించి చెబుతారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పాత టిడిపి బ్యాచ్ తో కలిసి కాంట్రాక్టర్లు చేస్తున్నావ్ మాకు అంతా తెలుసు నీ మొహం మునుగోడు ఉప ఎన్నిక తర్వాత మాత్రమే చూసామని,ఇంతలా నోరు పారేసుకుంటున్న నువ్వు భువనగిరి లోక్సభ ఎన్నికలప్పుడు ఎక్కడ పడుకున్నావని గుర్తు చేశారు.ఏదో పారాషూట్ నాయకుడి లా వచ్చి వెళ్లే నువ్వు రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఇంకోసారి ఇది రిపీట్ అయితే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**-నులిపురుగులతో పిల్లల్లో రక్తహీనత.. డాక్టర్ ప్రవీణ్ కుమార్**



రాజపేట,ఆగస్టు11(నిజంచెపుతాం)జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,బాలుర గురుకుల పాఠశాల, కళాశాల,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరిగిందని రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.స్థానిక గురుకుల పాఠశాలలో విద్యార్థులతో నులిపురుగుల నివారణ మాత్రలను వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల్బెండజోల్ మాత్రలు వేయడం ద్వారా పిల్లల్లో ఉన్న నులిపురుగులు నశించి పిల్లలకు రక్తహీనత రాకుండా కాపాడుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈరోజు అందుబాటులో లేని బాల, బాలికలు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ఈనెల18 వ తేదీన రోజున తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.గురుకుల పాఠశాల బాలుర హాస్టల్ లో వంట గదిని,వండిన ఆహారాన్ని తనిఖీ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ప్రేమలత, హెచ్ ఈ ఓ భిక్య నాయక్,ఎం ఎల్ హెచ్ పి ఎస్ హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, సిస్టర్స్,ఆశా వర్కర్లు,మరియూ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీస నిర్మలమ్మ జ్ఞాపకార్థం స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ



మోటకొండూరు : ఆగస్టు 11(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 40 మంది విద్యార్థిని విద్యార్థులకు బీస నిర్మలమ్మ జ్ఞాపకార్థం ఆమే కుమారుడు బీస కృష్ణంరాజు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ డ్రెస్ దాత బీస కృష్ణంరాజు భార్గవిలను ఎంఈఓ,ప్రదానోపాద్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాదికారి కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం కె.సోమయ్య,ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయురాలు శైలజ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాయిని రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ జ్యోతిలక్ష్మి స్వామి,వి.ఓ.ఎ తామసమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,రేగొండ రాంబాబు,గొర్ల రాజు,కోల నరసింహులు,వంగ రమేష్,రంగు మహేష్,గంగారపు నరేష్,మల్లం కృష్ణ,తోట్టే కృష్ణ,బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల సమస్యలపై పట్టింపేది?

**- రైతులకు సామాన్య ప్రజలకు ఒక రూలు, పైరుకు దారులకు మరొకరు లా?.**
**- తహసీల్దార్ కార్యాలయంలో అసలు అడ్మినిస్ట్రేషన్ ఉందా? లేదా?.**



బెజ్జంకి ఆగస్టు 11(నిజం చెపుతాం)బెజ్జంకి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో కి వివిధ రకాల అవసరాల నిమిత్తం వచ్చే రైతులను,సామాన్య ప్రజలను పట్టించుకునే నాధులే కరువయ్యారని, ఆఫీసులో అటెండర్ వివిధ గ్రామాల రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ తన కార్యాలయంలో విధులలో ఉన్న కూడా రైతులు, వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మార్వో కోసం పడిగడుపులు కాయాల్సిందే కానీ! వీరిని మాత్రం లోపలికి పంపే నాధుడే కరువయ్యారు. మీరు ఇక్కడ ఇంత సమయం ఎందుకు వేచి చూస్తున్నారు?, అసలు మీరు ఏ పని పై వచ్చారు? అని అడిగి తమ సమస్యలను తెలుసుకుని పరిష్కరించే వారే కరువయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కానీ ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, తాసిల్దార్ కార్యాలయంలో రైతులకు,సామాన్య ప్రజలకు ఒక రూలు,పేరు,పలుకుబడి ఉన్న పైరొాకుదారులకు మరో రూలు కళ్లగట్టినట్టు కనిపిస్తుంది. పైరోకుదారులు మాత్రం సరాసరి ఎవరి అనుమతి లేకుండా నేరుగా ఎమ్మార్వో కార్యాలయంలోకి వెళ్లి, తమ పనులను చేసుకొని దర్జాగా బయటికి వస్తున్నారు. కానీ వివిధ గ్రామాల రైతులకు, ప్రజలకుమాత్రంపడిగాడుపులే మిగులుతున్నాయి అని, అసలు తాసిల్దార్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఉందా? లేదా? ఒకవేళ అడ్మినిస్ట్రేషన్ ఉంటే దాని విధానం సరైన పద్ధతిలో పనిచేస్తుందా?లేదా? అని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై చర్చ జరిగే సమయంలో పలువురు పలు విధాలుగా విమర్శిస్తున్నారు. ఈ తహసీల్దార్ కార్యాలయంలో ఇదేతంతుకొనసాగుతుంది. వివిధ సమస్యలతో వచ్చే వారిని ఇక్కడ పట్టించుకున్న సందర్భాలు లేవని,కావున మనకు మనమే నేరుగా వెళ్లి మన సమస్యలను పరిష్కరించుకోవాల్సిందే అని ఒకరి బాధలు మరొకరు వెళ్ళబోసుకుంటున్నారు. అంతేకాకుండా పైరోకుదారులు మాత్రం దర్జాగా అత్తారింటికి వెళ్లి వచ్చినట్లు,ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి తమ పనులను చకచకా చేసుకొని రావడం పట్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహంతో పాటు వివిధ రకాల విమర్శలు సైతం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో రైతులను సామాన్యులను ఒకలా, పైరోకు దారులను మరోలా చూస్తూ, ఇలా ద్వంద వైఖరిని ప్రదర్శించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున దీనిపైన రెవెన్యూ ఉన్నత అధికారులు స్పందించి తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ఇటువంటి కార్యకలాపాలపై దృష్టి సారించి,వివిధ సమస్యలతో ఆఫీసుకు వచ్చే ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టకుండా తమ సమస్యలను పరిష్కరించి సహకరించాలని, దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకొని ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

# మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడ ఆగస్టు 11,(నిజం చెపుతాం)ఇచ్చోడ మండల కేంద్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు .మండలంలోని కామగిరి గ్రామంలో నిర్మించిన మహిళా సమైక్య సంఘం కార్యభవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బోరిగామ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల వద్ద నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మహిళా సమైక్య సంఘం సభ్యులు, రంజన ,రుందన, ఐకెపి ఎపిఎం దయాకర్ , జగదీష్ , సిసిలు భాస్కర్, మల్లయ్య, జ్ఞానేశ్వర్ ,మాధవ్ , వెంకమ్మ, సుజాత, శైలజ, శకుంతల, సునీత, మైమున్ బి, వివో కార్యదర్శి లక్ష్మి, వివో ఎస్ , శైలేందర్ రెడ్డి, లక్ష్మణ్ చారి, బర్కుంట సుభాష్ , నికిత, మారుతి, ఐకెపి స్టాఫ్ సభ్యులు బర్కుంట శంకర్, దేగల రమణ,ఎంపిటిసి, సర్పంచ్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూర్ మండల కేంద్రం లో ఘనంగా బోనాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెపుతాం) స్థానిక అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వెళ్లి మైసమ్మ, ముత్యాలమ్మ, అమ్మవార్లకు బోనం, మొక్కులు చెల్లించుకున్నారు. అడ్డగూడూర్ మండల కేంద్రం లో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవార్లకు నైవేద్యం చెల్లించి మొక్కుకున్నారు. మండలం లో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా చూడాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించారు. బోనాల సందర్భంగా డప్పుచప్పుళ్లు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తా






**- రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్..**

మాడ్గుల ఆగస్టు 11 (నిజం చెపుతాం): తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను మండల కేంద్రంలో ఏర్పాటు చేయుటకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ మండల ఇన్ చార్జి విద్యాధికారి సర్దార్ నాయకులతో కలిసి వసతులు పరిశీలించినట్లు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ చెప్పారు.మాడ్గుల క్లస్టర్ పరిధిలో ఉన్న మూడు ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు,ఐదు ప్రాథమిక ప్రైవేటు పాఠశాలలు,ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు, కేజీబివి,జూనియర్ కళాశాల,మాడ్గుల ఉన్నత పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల సంఖ్య దాదాపుగా 2200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు ఉపాధ్యాయ ద్వారా ఆయన తెలుసుకున్నారు. మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు అన్ని వసతులు ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా మాడ్గుల ఉన్నత పాఠశాలలోని సైన్స్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్,సోషల్ ల్యాబ్,మినరల్ వాటర్ ప్లాంట్,స్పోర్ట్స్ రూము, గ్రంథాలయాన్ని పరిశీలించి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుపై కావాల్సిన చక్కటి అవకాశాలు స్థానిక పాఠశాలలో ఉన్నాయని ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఎస్సి,బిసి హాస్టల్ ల ఏర్పాటు కూడా అభినందనీయమని ఆయన అన్నారు. అదేవిధంగా ఆయన మధ్యాహ్న భోజనం పరిశీలించి ఉపాధ్యాయుల టీం మెంబర్స్ తో మధ్యాహ్న భోజనం చేసి తీవ్ర అసంతృప్తి చేసినట్లు విద్యాధికారి చెప్పారు.మధ్యాహ్న భోజ నిర్వాకులకు తీవ్రంగా హెచ్చరిస్తూ తీరు మారకపోతే మధ్యాహ్న భోజన నిర్వాకులపై చర్య తీసుకోవలసి ఉంటుందని ఆయన మధ్యాహ్న భోజన నిర్వాహకులను హెచ్చరించారు.పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనలు,కంప్యూటర్, ఐఎఫ్పి ప్యానెల్స్,ఫర్నిచర్ కావలసి ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యా కమిషన్ మెంబర్ దృష్టికి తీసుకుపోయారు.అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో భౌతిక వనరుల పరిశీలన పై సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా జూనియర్ కాలేజీని సందర్శించి తరగతుల నిర్వహణకు అన్ని మౌలిక వసతుల చక్కటి అవకాశాలు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి కళాశాల ఉపాధ్యాయ బృందం చేత సమావేశం ఏర్పాటు చేసి అన్ని విద్యాభివృద్ధి గురించి విద్యార్థుల హాజరు గురించి తెలుసుకోవడం జరిగింది.సుదూర ప్రాంత పేద ప్రజల,పేద విద్యార్థుల విద్యాభివృద్ధి జరగాలంటే ప్రజల అంతరాలు పోవాలంటే రాబోయే తరాలు బాగుపడాలంటే ఈ మారుమూల ప్రాంతమైన మాడుగులలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు తప్పనిసరిగా ఏర్పాటు చేయవలసినటువంటి అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధికై కంకణబద్ధమై ఉన్నదని తెలియజేశారు. విద్య అభివృద్ధి పై ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ రేవంత్ మిత్రమండలి సభ్యులతో కలిసి విద్యా కమిషన్ మెంబర్ చారకొండ వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించినట్లు రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల మాడ్గుల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెపుతాం)ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమం నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సి.ఉమా గౌరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుఅశోక్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి డి ఐ ఓ కౌషిక్, ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ సౌశిల్యా ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ,మహాసభల గోడపత్రిక విడుదల

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెపుతాం)మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభల గోడపత్రిక ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభలో 2025,ఆగస్టు 19 నుంచి 22 వరకు మహారాజా గార్డెన్, గాజులరామారం షాపూర్ నగర్, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో మహాసభలు జరుగుతాయని తెలియజేశారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 1000 మంది ప్రతినిధులు పాల్గొని 4 రోజులు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను నిర్ణయిస్తారు. భారతదేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో మతసామరస్యం కోసం లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు, బి కే ఎం యు మండల కార్యదర్శి కె మహాలక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జన్మనిచ్చిన తల్లికి మార్గదర్శగా కూతురు

ఇచ్చోడ ఆగస్టు 11,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం నవ మాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి కంటి చూపుకు మార్గదర్శిగా నిలిచిన ఘటన అదిలాబాద్ జిల్లాలోని వెలుగులోకి వచ్చింది. సిరికొండ మండల కేంద్రంలోని రిమ్మ గ్రామానికి చెందిన పెందూరు జంగు భాయ్ వయస్సు 69 గత నాలుగేళ్ల కిందట కంటిచూపు పోయింది తనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు,ఉండడంతో పెద్ద కూతురు మోతుబయ్ వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తుంది.తన కూతురుమోతుబాయ్ తల్లికి పెద్ద దిక్కుగా వెదురు కర్రను ఉత్తంగా చూపిస్తూ ఆదర్శంగా నిలుపుతుంది.



# ఉప్పల్ ప్రధాన రహదారి నీ పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెపుతాం)ఉప్పల్ ప్రధాన రహదారిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు వర్షంతో ఉప్పల్ ప్రధాన రహదారి గుంతలు పడి అతలాకుతలం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు నీ పరిశీలించారు.గుంతలను పుడ్చి వేయాలని అధికారులకు సూచించారు .అధికారులు వెంటనే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో వరంగల్ రహదారి నిర్మాణం, మరామ్మతు

**- బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి**
**- ఎలివేటెడ్ కారిడార్‌తో ఉప్పల్ మార్గం అధ్వాన్నంగా మారింది**
**- మంత్రి వెంకట్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెపుతాం) ఉప్పల్-నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు. ఈ పనుల కారణంగా ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయి నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు సోమవారం పరమేశ్వర్‌రెడ్డి వజ్రేష్ యాదవ్ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరామ్మతు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం, కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.



# 14 న విద్యుత్ వినియోగ దారుల పరిష్కార వేదిక.

నారాయణపేట జిల్లా ప్రతినిధి అగష్టు 11 ( నిజం చెపుతాం) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14 న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్.ఈ.) టి. వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం సీజీఆర్ఎఫ్ ( కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరం -1 సి.జీ.ఎం. %ఢ% మెంబర్ ఫైనాన్స్ శ్రీ. రామాంజ నాయక్ మరియు , ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.కె.కె. శ్రీ. వెంకట హైదరాబాద్ వారి నేతృత్వంలో నిర్వహిస్తారని స్థానిక ఎస్.ఈ. పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా లో తరచూ ఏర్పడే అంతరాయాల తోపాటు , సరఫరా లో ఏర్పడే హేచ్చు తగ్గులను ఈ వినియోగదారుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు. నూతన విద్యుత్ మీటర్ల సమస్యలు , కొత్త సర్వీసులు ఇచ్చుటలో జాప్యం, యాజమాన్యం పేరు బదిలి సర్వీసులో మార్పు , విద్యుత్ సరఫరా పునరుద్ధరణ లో జాప్యం తదితర అంశాలపై ఈ వినియోగదారుల పరిష్కార వేదిక లో నారాయణపేట జిల్లా విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ల మార్పిడి , విద్యుత్ పరమైన ఏ సమస్య ఉన్న ఈ వేదిక లో వినియోగదారులు ఫిర్యాదు చేయాలంటే తమ ఆధార్ కార్డు కరెంట్ బిల్లు రసీదు ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణపేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కాళ్లు చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి విద్యార్థులకుఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 11 ( నిజం చెపుతాం) జాతీయ నులి పురుగులహొనిర్మూలనం దినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలహొజాజాపూర్హొ ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు వయస్సు 1 నుండి 19 అల్బెండజల్ టాబ్లెట్లనుహొవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు జాజాపూర్ పల్లె వెలుగు డాక్టర్ శృతి మాట్లాడుతూ చేతులు కాళ్లు కడగకుండా ఆహారం తినడం వల్ల బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనలు చేయడం ద్వారా అపరిశుభ్రత తదితర కారణాలతో నూలి పురుగు వ్యాప్తి చెంది పిల్లలలో రక్తహీనత పోషక లోపం కడుపునొప్పి వంటివి సంభవిస్తాయని వీటిని నివారించడానికి ఈ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని తెలియజేశారు పాఠశాలలో 226 మంది విద్యార్థులకుఆల్బెండ జోల్ మాత్రను పంపిణీ



చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ శశిరేఖ మరియు నర్సింలు ఆశా వర్కర్ ప్రమీల అరుణ జయమ్మ మంజుల పాల్గొన్నారు.

# జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్నగర్ ఆగస్టు 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో ఒక వ్యక్తి హుజూర్నగర్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు ఏ పాజిటివ్ రక్తం కావాలని నాగులు మీరా జన చైతన్య ట్రస్ట్ నిర్వాహకులు శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో స్పందించి జన చైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి రక్తదానం చేయించడం జరిగినది ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ మనం రక్తం సృష్టించలేం దానం మాత్రం



చేయగలవు ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు మీరు చేస్తున్న రక్తదానం ఎంతమంది ప్రాణాలు కాపాడుతుంది ఈరోజు రక్తదానం చేసిన కటారి లిఖిత్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసినారు రక్తదానం కులం లేదు మతం లేదు అదేవిధంగా ప్రజలకు యువతకు రక్తదానం చేయటం ఆరోగ్యానికి చాలా మంచిదని చెప్పినారు రక్తదానంపట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ యువత ముందుకు రావాలని అన్నారు

# దశలవారీగా నియోజకవర్గ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

కోదాడ, ఆగస్టు 11 ( నిజం చెపుతాం కోదాడ నియోజకవర్గ పరిధిలోని ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధికి దశలవారీగా కృషి చేస్తానని కోదాడ శాసనసభ్యురాలు నలమాగ పద్మావతి రెడ్డి అన్నారు సోమవారం నియోజకవర్గ పరిధిలోని కోదాడ, నడిగూడెం మండలాలలోపలు అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన్నారు. కోదాడ మండల పరిధిలో తొగర్రాయి గ్రామంలో యమ్ జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ 20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ మండల అభివృద్ధి అధికారి ఇసాక్ ఇస్మాయిల్ స్థానిక నాయకుల కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ వెంకటేశ్వరరావు లతో కలసి ప్రారంభించారు అలాగే మండల పరిధిలోనే రెడ్లకుంట గ్రామంలో యమ్ జి ఎన్ ఆర్ ఇ జి ఎస్ 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కోదాడ ఎమ్మెల్యే కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ పరిధిలో ఆరు మండలాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన 312 చెక్కులను వాటి విలువ 1 కోటి 18 లక్షల రూపాయలను బాధితులకు చెక్కులను అందజేశారు నడిగూడెం మండలంలో పి ఏ సి ఎస్ 60 లక్షల నిధులతో గోడౌన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా



గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు. కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి రెడ్ల కుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు కనకాల నాగేశ్వరరావు నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టులకు భయపడే వ్యక్తి కాదు

**- మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపిసి మెంబర్ తెలంగాణ..**

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పెట్ ఆగస్టు 11 సోమవారం( నిజం చెపుతాం న్యూస్ ) న్యూ హఫీజ్ పెట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అరెస్టుకు భయపడే వ్యక్తి కాదు అని అన్నారు దేశంలో ఈసీ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం దేశంలో ఎన్నికల కమిషన్ ఈసీ ఓట్ల దొంగతనానికి పాల్పడిందని ఇది ప్రజాస్వామ్యానికి అవమానమని బిజెపి కోసం ఈసీ పని చేస్తుందని ఆరోపించారు ఈసీ చేసిన ఓట్ల దొంగతనంతోనే మోడీ ప్రధాని పీఠంపై కూర్చున్నారని అన్నారు గత ఏడవ తేదీన రాహుల్ గాంధీ ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో పటిష్టమైన ఆధారాలతో కళ్ళకు



కట్టినట్లుగా చూపించారని బషీరుద్దీన్ పేర్కొన్నారు కాంగ్రెస్ అగర నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ పార్టీ ఎంపీల అరెస్టులను ఖండించారు ప్రజాస్వామ్య యుతంగా ర్యాలీ చేస్తే అడ్డుకుంటారా? ఢిల్లీలో బిజెపితో ఈసీ కుమ్మక్కై ఓట్ల చోరీకి పాల్పడుతుందని ఆరోపిస్తూ ఇండియా కూటమి ర్యాలీ నిర్వహిస్తుండగా రాహుల్ గాంధీతో సహ విపక్షఎంపీలు అరెస్ట్ అయ్యారు ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువైన ఓటు హక్కును కాలరాయొద్దని అడిగితే అరెస్టు చేస్తున్నారు అని అన్నారు బిజెపి ఓట్ల కోసం కులాలు మతాలు పేరిట ఓట్లు దండుకుంటుందని ప్రజలకు బిజెపి చేసిందేమీ లేదని గత ఎన్నికల్లో చంద్రబాబు నితీష్ కుమార్ దయతో మోడీ ప్రధాని అయ్యారు రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని పీఠం ఎక్కడం ఖాయం అని తెలిపారు

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కేశంపేట ఆగస్టు 11(నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోనివేములనర్వ గ్రామంలో అంగన్వాడి మొదటి సెంటర్ లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జరుపుకున్నారు, ఏ ఎన్ ఎం గున్నమ్మ ఆధ్వర్యంలో అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఎ ఎన్న్ ఏం గున్నమ్మ మాట్లాడుతూ 1 సంవత్సరం నుండి 19సంవత్సరం పిల్లలకు నులి పురుగులు నివారణ మాత్రలు వేయడం వలన శారీరక పెరుగుదల,మానసిక వికాసం ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు వారి చిన్నారులకు ఉపయోగించుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమం లో అంగన్వాడి సిబ్బంది శ్రీలత,సుగుణ.ఆశ కార్యకర్తలు సంతోష,అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్వీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడిగా ఒగ్గు మల్లేష్

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల స్థాయి సమావేశం సోమవారం యాదగిరిగుట్టలో నిర్వహించగా మండల నూతన అధ్యక్షుడిగా మండల మల్లాపురం గ్రామానికి ఒగ్గు మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గొంగిడి నివాసంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కాకపోతే విద్యార్థుల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు కర్రె చంద్రశేఖర్,గౌడ శ్రీశైలం ఒరిగంటి శ్రీధర్, ఆచారి, గోపి వంశీ, మోటే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టై, బెల్టు అందజేసిన కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్

వలిగొండ ఆగస్టు 11 (నిజం చెపుతాం) %అ%వలిగొండ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్ టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సంకోజు భాస్కర్, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, బబిపాముల రవి, బత్తిని పాండు, బత్తిని నాగేష్ గౌడ్, బత్తిని చిన్న నాగేష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు పెద్ది శ్రీధర్, ఉపాధ్యాయులు గులాం జిలాని, జ్యోతి, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ క్రీడల్లో మెరిసిన వనపర్తి జిల్లా పోలీసు





**- వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో బంగారు పతకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ సన్మానించిన ఎస్పీ**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 11 (నిజం చెపుతాం)అంతర్జాతీయ స్థాయి క్రీడలలో జులై నెలలో అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లా చెందిన ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు ఏ ఆర్ హెచ్ సి -2077 2 బంగారు పతకాలను సాధించారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆయనను పూలమాల శాలువాత సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.వనపర్తి జిల్లా ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్, పసుపుల కృష్ణారావు అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించారు. వివరాల్లోకి వెళితే.. జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్ గా ఉన్నారు.అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ ఇన్డోర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరఫున ఇండోర్ రోయింగ్ గేమ్ 50 సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ ఆటలో 80 దేశాల నుంచి 8500మంది పాల్గొనగా.. పసుపుల కృష్ణారావు గోల్డెడల్ సాధించాడు. బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించి,దేశానికి, రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమములో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,డిసిఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ంరైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

ఏదుల మండలం రిపోర్టర్( నిజం చెపుతాం ) ఆగస్టు 1205-06-2025 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు (14-08-1966 నుండి 14-08-2007 మధ్య జన్మించినవారు) కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని 13 వ తేదీ 12 గంటలలోపు సమర్పించాలి. ఇప్పటికే పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. రైతు బీమా ఎల్ఐసి ఐడి కలిగి ఉన్న రైతులు తమ వివరాల్లో ఏమైనా సవరణలు చేసుకోవాలనుకుంటే, ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాల కోసం రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారిని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలి.

# ఉద్యానవనాల అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే నానాజీ**



కాకినాడ, ఆగస్టు 11 (నిజం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలో గల అన్ని ఉ ద్యానవనాలను ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే రీతిలో అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంట ఎమ్మెల్యే కార్యాలయంలో బోటు క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యానవనంలో ఉన్న చెరువుకు అవుట్లెట్ నిర్మించాలని, జిమ్ము పరికరాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ బోటు క్లబ్ ఉద్యానవనంలో ఉన్న చెరువుకు ఇన్ లెట్ ఉంది గాని అవుట్ లెట్ లేదన్నారు. అవుట్లెట్ నిర్మాణానికి గాను కేంద్రం అమృత్ పథకం ద్వారా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి అవుట్ లెట్ నిర్మాణానికి గల అవకాశాలను పరిశీలించడం కూడా జరిగిందన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనంలో అన్న క్యాంటీన్ వద్ద గతంలో స్మార్ట్ సిటీ నిధులతో జిమ్ము పరికరాలను ఏర్పాటు చేశారని అయితే ఆ స్థలం వివాదమై సరిహద్దుదారుడు న్యాయస్థానంలో నెగ్గడంతో వాటిని తొలగించి స్మార్ట్ సిటీ కార్యాలయానికి తొలగించడం జరిగిందన్నారు. వాకర్స్ సంఘం కోరిక మేరకు వాటిని ఉ ద్యానవనంలో వేరే స్థలంలో ఏర్పాటు చేయమని నగరపాలక సంస్థ అధికారులను కోరినట్లు నానాజీ తెలిపారు. సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ఆల్ ఈజ్ వెల్ సభ్యుల శ్రమదానం



కాకినాడ, ఆగస్టు 11 (నిజం ప్రతినిధి): స్థానిక జె ఎన్ టి యు కె లో ఆల్ ఈజ్ వెల్ సభ్యుల చే మొక్కలు నాటడం మరియు మొక్కలను సరిచేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి మరియు ఆల్ ఈజ్ వెల్ సభ్యులు అయిన డా అడ్డాల మాట్లాడుతూ"చెట్లు నాటడం అనేది పర్యావరణాన్ని మరియు సమాజాన్ని మెరుగుపరచడానికి ఒక గొప్ప మార్గమని, ఇది గాలిని శుభ్రపరచడం, ఉష్ణోగ్రతలను నియంత్రించడం మరియు ఆరోగ్యకరమైన సమాజం ను నిర్మించడంలో సహాయపడుతుందని తెలిపారు. చెట్లు గాలిని శుద్ధి చేస్తాయని, నీటిని నిలుపుకుంటాయి మరియు నేల కోతను నివారిస్తాయని,. ఇవన్నీ పర్యావరణ వ్యవస్థ యొక్క సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయని అన్నారు. వారం లో ప్రతీ ఆదివారం మూడు గంటల పాటు పర్యావరణ పరిరక్షణ కోసం శ్రమదానం చేస్తున్నామని తెలిపారు .జె ఎన్ టి యు వైస్ చాన్సర్ డా ప్రసాద్ మరియు ఉదయ్ భాస్కర్ ల సహకారంతో జె ఎన్ టి యు కె సుందరీకరణ కు ఈ కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టామని అన్నారు .ఆల్ ఈజ్ వెల్ సభ్యులు కిషోర్ మాట్లాడుతూ,చెట్లు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని సృష్టిస్తాయని,. అవి ప్రజలకు ఆహారం, నీడ అందిస్తాయని,చెట్ల పెంపకం కార్యక్రమాలు సమాజ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి సహాయపడతాయని, మా సభ్యులంతా కలిసి పనిచేయడం ద్వారా ఈ మహత్తర లక్ష్యాన్ని సాధించగలమని, కళాశాల ప్రాంగణాలలో చెట్ల పెంపకం విద్యార్థులకు పర్యావరణం గురించి అవగాహన కల్పించడానికి సహాయపడుతుందని అన్నారుఈ కార్యక్రమం లో సుబ్బారావు, ప్రసాద్, రవివర్మ, వెంకట నారాయణ, కృష్ణారావు, స్వామి, సూర్య, డా రాజ్ కుమార్, రాజేంద్ర రెడ్డి, కేశవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన నేషనల్ అలైన్ యువర్ టీత్ డే



కాకినాడ, ఆగస్టు 11 (నిజం ప్రతినిధి) స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన జాతీయ అలైన్ యువర్ టీత్ దినోత్సవం సంధర్భంగా విద్యార్థుల కు అలైనర్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఆగస్టు 11న జాతీయఅలైన్ యువర్ టీత్ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు దంత వైద్యులు, ఆర్థోడాంటిస్టులు మరియు ప్రజలందరూ దంతాలను సరైన ఆకృతిలో ఉ ంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి మరియు అవగాహన కల్పించడానికి అంకితం చేయబడిందని అన్నారు.దంతాలను ఎలా సరైన ఆకృతిలో ఉ ంచుకోవాలనే దాని గురించి అవగాహన కల్పించడం, ఆధునిక చికిత్సల గురించి తెలుసుకోవడం వంటివి చేయవచ్చని, వంకర దంతాలు ఉన్నవారు ఇప్పుడు సద్వినియోగం చేసుకోగల అనేక దంత సాంకేతికతలు ఉన్నాయని,. అందమైన దంతాలు ఒక వ్యక్తి సౌందర్యంలో ఒక భాగమని, మంచి దంతాల అమరిక కలిగి ఉండటం ఒక వ్యక్తి యొక్క ఆత్మగౌరవాన్ని గణనీయంగా పెంచుతుందని అన్నారు.ఇప్పుడు ఎత్తు వంకర పళ్ళు ఉన్న వారికి బ్రేసస్ బదులు అలైనర్స్ వాడటం వలన మరింత సౌకర్యంగా ఉంటుందని అన్నారు.ఆర్థోడాంటిష్ట్ డా స్వరూప్ మాట్లాడుతూ"సరైన అమరిక దంతాలు మరియు దవడ పనితీరును మెరుగుపరుస్తుందని తద్వారా దీర్ఘకాలిక నోటి ఆరోగ్యం మరియు సౌకర్యాన్ని పెంచుతుందని, ఈ దినోత్సవాన్ని ఏ ఏ సి ఏ అధ్యక్షుడు మరియు ఇన్విజాలైన్ గురువు డాక్టర్ డేవిడ్ గాలర్ పుట్టినరోజున జరుపుకుంటున్నారని తెలిపారు.ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక వనరులతో ఎత్తు వంక పళ్ళ ను అలైనర్స్ వైద్య విధానం తో ఎటువంటి ఇబ్బంది లేకుండా చెయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమం లో డా.శ్రీవల్లీ, డా.నాగేంద్ర ,డా.సిరాజ్ ,విద్యార్థులు, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం హేయమైన చర్య

**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 11 (నిజం చెపుతాం)దొంగ ఓట్ల తొలగింపు పై గళమెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుసోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బిజెపి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబై తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్యఅని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖండించారు. బిసి వ్యతిరేక పార్టీ అయిన బిజెపి బీసీ బిల్లుకు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు. నేడు గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు. వచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసం మే వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రా పై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రాష్ట్ర పూర్వక అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సి.పి.ఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 11 (నిజం చెపుతాం) ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా మనుషులు అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రాణాలు కాపాడగలిగె సి. పి.ఆర్. (కార్డియాక్ పల్మనరి రిసెక్రియేషన్) విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని అవసరం ఉన్నప్పుడు ప్రయోగించి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సి.పి.ఆర్ పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.పి.ఆర్ చేసే విధానం భారత దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, అదే ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు సి.పి.ఆర్. ఎలా చేయాలో శిక్షణ పొందుతారన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడో ఒక చోట వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడం వల్ల చనిపోతున్నారని, ఇలాంటి వారికి కొన్ని క్షణాల లోపు సి.పి.ఆర్ విధానం చేయడం వల్ల 85 శాతం తిరిగి బతికించే అవకాశం ఏర్పడుతుందన్నారు. నిత్యజీవితంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎవరికైన వచ్చి ఎవరైనా చూస్తే వెంటనే సి.పి.ఆర్ చేసి ఒక నిండు ప్రాణం కాపాడిన వారవుతారని, అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ విధానాన్ని నేర్చుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విభాగం వారిగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విలేకరులు, ఇతర శాఖల సిబ్బందికి సైతం శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు ను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య అడిషనల్ ఎస్పీఆర్ వీరారెడ్డి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ వైద్య విభాగం నుండి డా. రఘు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 11 (నిజం చెపుతాం)సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ తినడానికి ముందు తర్వాత పరిశుభ్రంగా చేతులను కడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోకుండా అపరిశుభ్రతతో భోజనం చేస్తే క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని చెప్పారు. అదేవిధంగా, పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈరోజు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక మాత్రని నమిలి మింగాలని కలెక్టర్ సూచించారు. స్వయంగా కొంతమంది విద్యార్థులకు కలెక్టర్ ఆల్బెండజోలు మాత్రమే తినిపించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో సదుపాయాలు కల్పించడమే కాకుండా వాటికోసం ఎంతో ఖర్చు చేస్తుందని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పాఠశాల నుంచి ఎవరైనా ఐఐటీలో సీటు సంపాదిస్తే వారిని ఇంటికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ ప్రోత్సహించారు.

# ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 11 (నిజం చెపుతాం)జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ప్రమతంగా ఉ ండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతకోట లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వకు సంబంధించి బోర్డును పరిశీలించారు. సేల్ రిజిస్టర్ను, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి అవసరమైనంతవరకే రైతులకి యూరియా బస్తాలను విక్రయించాలని, అదనంగా విక్రయించవద్దని సూచించారు. రైతులకు అనుకూలంగా యూరియా నిలువకు సంబంధించిన బోర్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, డిజిసిఒ సుబ్బలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వం మంచి నాయకుడు నరేంద్ర వర్మ పాలన కు జై కొట్టిన వైసీపీ నాయకులు




బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన వైసీపీ గ్రామ మాజీ ఎంపీటీసి,మాజీ సర్పంచ్ గొర్రెముచ్చు మీరయ్య మరియు 24 మంది వైసీపీ పార్టీ నుండి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు.పార్టీలో చేరిన వారి పేర్లు:- గొర్రెముచ్చు మీరయ్య , విజయ్ కుమార్, సదానంద రాజు, హరిబాబు, శ్రీను, పోలయ్య, వేదనాయక్, రత్నం, నాగేశ్వరరావు, దానియేలుల కోటయ్య,శోభన్, ఏసోబు, సముద్రాలు, తరుణ్, శంకర్, ప్రసాద్, దాలీషా, బాజీ, ఆశీర్వాదం, సురేష్, చైతన్య బాబు, సుభాని, సునీల్, మల్లీ.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, పిట్ల వసంత రెడ్డి, ప్యారలి గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజా, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు బాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వం చేపట్టిన నవోదయం2:0" పథకం ప్రారంభం...



కాకినాడ జిల్లా పంద్రవాడ గ్రామం , నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 11:- కాకినాడ జిల్లా ప్రొబిషన్ %ఁ% ఎక్సైజ్ స్టేషన్ కాకినాడ నార్త్ పరిధిలోని సామర్లకోట మండలం పంద్రవాడ గ్రామాన్ని11-08-2025 తేదీన ప్రొబిషన్ %ఁ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎం వి వి బి కుమార్ గ్రామ సర్పంచ్ పెంకె శ్రీనివాస్ గ్రామ పరిపాలన అధికారి ఆర్. సత్యవేణి పంచాయతీ సెక్రెటరీ కె. చంటి మరియు గ్రామ కమిటీ సభ్యులతో కలిసి ప్రభుత్వం చేపట్టిన "నవోదయం2:0" పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఆ గ్రామంలో ప్రజలు నాటు సారా జోలికి వెళ్లకుండా ఇతర జీవనోపాధి జీవన ఆధారాలు కల్పిస్తున్నామని అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో మరియు సమన్వయంతో నాటు సారాని నిర్మూలించినాము అనియు అందుచేత పంద్రవాడ గ్రామం కమిటీ ఆధ్వర్యంలో 11-08-2025 తేదీనాడు పందరవాడ గ్రామాన్ని " సారాయి రైత గ్రామం గా " ప్రకటిస్తున్నట్లు సిఐ కె. రామ్మోహన్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు .

# ఎస్సి, ఎస్టి లబ్దిదారుల ఆందోళనకు సిపిఎం మద్దతు




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 11: ఎంఎస్ఎంఈ పథకం ద్వారా ట్రాన్స్ పోర్ట్ వాహనాలు కొనుగోలు చేసిన ఎస్సి, ఎస్టి లబ్దిదారులు సబ్సిడీ విడుదల కొరకు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనకు సిపిఎం కాకినాడ నగర కమిటీ మద్దతు తెలియచేసింది. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబుతో పాటు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ బృందం లబ్దిదారులను కలిసి సంఘీభావం తెలియ చేసారు. 5 లక్షల నుండి సుమారు 50 లక్షల వరకు విలువ చేసే వివిధ రకాల ట్రాన్స్ పోర్ట్ వాహనాలకు 2019 నుండి 2021 వరకు లబ్దిదారులు10 శాతం బ్యాంకుకి చెల్లించిన తరువాత బ్యాంకు వారు రుణాలు మంజూరు చేసారని తెలిపారు. అయితే ఈ స్కీంకు ప్రభుత్వం డిఐసి ద్వారా 45 శాతం సబ్సిడీ బ్యాంకు రుణం పొందిన 6 నెలలకు సబ్సిడీ జమ చేయాల్సి ఉందన్నారు. అయితే 2021 నుండి సబ్సిడీ జమ కాకపోవడం వల్ల బ్యాంకు బకాయి వసూలు అధికారులు లబ్దిదారులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎంఎస్ఎంఈ స్కీం లబ్దిదారులకు సబ్సిడీ జమచేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని ఆ సిపిఎం నాయకులు తెలిపారు.

# బాపట్ల నియోజకవర్గ రైతులతో కలిసి భారీ ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే





బాపట్ల( నిజం చెపుతాం) అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు బాపట్ల నియోజకవర్గం లో వేలాది మంది రైతులతో భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ బాపట్ల నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు భారీ ట్రాక్టర్ల ర్యాలీని బాపట్ల పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి ట్రాక్టర్ల పై రైతులు తరలివచ్చి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాకినాడ జిల్లా సమగ్ర అభివృద్ధి కి నిధులు కోసం ఎంమ్మెల్యే లు కృషి చేయాలి

**- జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.**
**- 23 న చలో ఒంగోలు కార్యక్రమన్ని విజయవంతం చేయండి.**
**- సీపీఐ గోడ పత్రిక ఆవిష్కరణ.**




కాకినాడ, ఆగస్ట్ 11 (నిజం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి 14 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఎంమ్మెల్యే లు కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం స్థానిక పి ఆర్ భవన్ లో సీపీఐ రాష్ట్ర 28 వ మహాసభలు గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరోద్యోగం రాష్ట్రం లో తాండవం చేస్తుందని అన్నారు ఉ ద్యోగాలు లేక పనులు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతుందని అన్నారు జిల్లా అభివృద్ధి జరగాలంటే నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మధు కోరారు.నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తాం అని అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. ఆనాటి నుంచి ఈ 100 సంవత్సరాల కాలంలో భారతదేశ గర్వించదగ్గ పాత్రను ఎర్ర జెండా భారత కమ్యూనిస్టు పార్టీ పోషించడం జరిగిందని అన్నారు. ఆనాడు ప్రైవేటు వ్యక్తుల చేతిలోబ్యాంకులో ఉండి విపరీతమైన లూటీలు జరుగుతున్న సందర్భంలోబ్యాంకుల జాతీయ కరణ కోసం రాజాభరణాల రద్దు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడి విజయాలు సాధించడం జరిగిందని అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ వీరులు అనేకమంది పోరాడి నేలకు వరిగారని అన్నారు. అండమాన్ జైల్లో మగ్గిపోయారని అయినప్పటికీ దీక్ష తోటి స్వాతంత్ర పోరాటంలో తమదైన శైలిలో కమ్యూనిస్టు చైతన్యం తోటి విప్లవకర దీక్ష తోటి ముందుకు సాగారని పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీలో అనేకమంది త్యాగ జీవులు తమ యొక్క వీరత్వాన్ని త్యాగపూరితమైనటువంటి విధానాన్ని చాటి చెప్పడం జరిగిందని అన్నారు. అందులో ముఖ్యంగా చెప్పాలంటే అమరజీవి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు,చల్లపల్లి జమీందారు 4, వేల ఎకరాల భూమిని పేదల పరం చేయడం కోసం వీరోచితమైన పోరాటం చేసి ఆ భూములను పేదలకు పంచటం జరిగిందని అన్నారు. ఇతరులకు పంచడమే కాదు తాను భూస్వామి కుటుంబంలో పుట్టి తన వాటా కింద వచ్చినటువంటి 400 ఎకరాల భూమిని కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు పేద ప్రజలకు పంచినటువంటి ధన్యజీవి అని కొనియాడారు. ఆయన యొక్క పోరాట స్ఫూర్తిని వారసత్వంగా తీసుకొని మేము భారత కమ్యూనిస్టు పార్టీగా 100 సంవత్సరాల సువర్ణ అక్షరాల చరితలో లిఖించదగినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ వారసులుగా ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. భవిష్యత్తులో పేద ప్రజల ఇళ్ల స్థలాల సాధన కోసం దున్నేవాడికి భూమి కోసం కార్మికుల హక్కుల సాధన కోసం నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి కె బోడకొండ, తోకల ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఎర్రజెండా కృషి మరుగు లేనిదని ఆయన వివరించారు. లౌకిక వాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి మతోన్మాద చర్యలకు ఒడిగడుతుందని మండిపడ్డారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ పెత్తందారుల పక్షాన మోడీ ఊడిగం చేస్తున్నారని ఆయన విమర్శించారు. సంవత్సరంలో రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ నరేంద్ర మోడీ గాలికి వదిలేసారని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. సామాన్యులపై పన్నుల భారం పెరుగుతుంటే పద కంపెనీల పన్ను మినహాయింపులు పొందుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల భారం పెరుగుతూనే ఉందని ఆయన అన్నారు.23 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని 23 న భారీ ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పప్పు ఆదినారాయణ సలీం రాము శేఖర్ రావు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

**- కాపవరం మరియు బిక్కవోలు ఎన్టీఆర్ విగ్రహం%శీ% సెంటర్ నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 11 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం :అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,బిక్కవోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు,విద్యార్థిని, విద్యార్థులతో కలిసి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిక్కవోలు మండలం బిక్కవోలులో ఎన్టీఆర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశ%శీ%లో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి మాట్లాడుతూ ఈ రోజు భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ఏదయితే ఆదేశాలు ఇచ్చిందో ఆదేశాలకు మేరకు ప్రతి మండలం హెడ్ క్వార్టర్ లో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని,దానిలో భాగంగా ఇవాళ అనపర్తి నియోజకవర్గంలో నిన్నటి రోజున పెద్ద ఎత్తున రామవరం గ్రామం నుంచి అనపర్తి వరకు బైక్ ర్యాలీ చేయడం ద్వారా అనపర్తి మండలంలో నిన్నటి రోజున పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,ఈరోజు బిక్కవోలులో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు గ్రామ మెయిన్ రోడ్ లో పెద్ద ఎత్తున అందరి భాగస్వామ్యంతో ఈ తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగిందని,దీనిలో పెద్ద ఎత్తున మూడు పార్టీల ఎన్డీఏ కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు ముఖ్యంగా విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగిందని. అదే విధంగా ముఖ్యంగా ఇవాళ ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రతి ఒక్కరిలో కూడా దేశభక్తి కనబరుస్తున్న పరిస్థితిని చూస్తున్నామని.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమం తమదిగా భావిస్తు, దీన్ని విజయవంతం చేయడం జరుగుతుందని,భారతదేశము యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పాలి, ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆలోచనతో ప్రతి ఒక్కరూ కూడా ఈ కార్యక్రమం తమదిగా భావించి పాల్గొనడం జరిగిందని,అందువలనే నిన్నటి రోజున అనపర్తిలో ఈరోజు బిక్కవోలులో గాని జరిగిన కార్యక్రమాలు అత్యంత విజయవంతం అయ్యిందని గుర్తించాలని తెలియజేశారు.అదేవిధంగా ఏదైతే ఈరోజు ఏదైతే ఐదు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా దేశభక్తిని పెంపొంది%శీ%చేయాలని ప్రధానమంత్రి ఆలోచనలను ఇవాళ ముఖ్యమంత్రి కూడా అమలు చేస్తూ ఇవాళ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అధికారులు తిరంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందని,అదే విధంగా




ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేది 15వ కి సంబంధించి,13వ తేదీ నుంచి ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేసుకుంటున్నానని,ముఖ్యంగా నాయకులు అందరూ ఈ విషయంలో శ్రద్ధ వహించి తమ ఇళ్ళ పైన జెండాను ఎగరవేసి కార్యక్రమం చేపట్టినట్లయితే, ప్రజలందరూ కూడా తమ ఇళ్ళ పైన జాతీయ జెండాలు ఎగరేసే వేసే దిశగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యమని అందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు,గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చేనేతలకు, మగ్గాలకు ఉచిత విద్యుత్ పట్ల సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 11: - ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చేనేతలకు కూటమి ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని, చేనేత వస్త్రాలపై 5% %+ుం% ని రాష్ట్ర ప్రభుత్వం భరించడం జరుగుతుందని, నేతన్న భరోస పథకాన్ని అమలు చేస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు గాను సోమవారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్, కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి వెంకట సుబ్బారావు (చినబాబు) ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గం పరిధిలో చేనేతలతో కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ముఖ్యఅతిథిగా థాంక్యూ సీఎం సార్! అనే కార్యక్రమాన్ని కృతజ్ఞతలు తెలుపుతూ ముందుగా చేనేత మగ్గానికి పూజ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం 100 అడుగుల చేనేత చీరపై థాంక్యూ సీఎం సార్ అనే నినాదంతో మెయిన్ రోడ్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం చేనేత వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ నిర్వహిస్తున్నామని చెప్పారు. చేనేత జాతీయోద్యమ నాయకుడు దివంగత ప్రగడ కోటయ్య






జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన భారీ విగ్రహాన్ని మంగళగిరి నేతన్న సెంటర్ వద్ద నిర్మాణానికి ప్రతిపాదించినట్లు కొండబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి సత్యనారాయణ, కాకినాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బడిగంటి దేవి, కాకినాడ జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జగ్గారావు మల్లికార్జున, పసగడుగుల శేషగిరిరావు, దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు సక్కిన విజయలక్ష్మి, కర్ణభక్త సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి గుడిమెట్ల వీర్రాజు, కరికాల భక్త సంఘం యువజన విభాగం నాయకుడు పోతాబత్తుల పవన్ కుమార్, %ూజు% చైర్మన్, ఏఎంసి డైరెక్టర్ కొల్లు వెంకటేశ్వరరావు, సూపర్ బజార్ సీఈఓ వల్లభదాస శివాజీ గణేష్, మాజీ ఎంపిటిసి చిల్లపల్లి గణపతి, పలివెల లక్ష్మి, మంచిశెట్టి నటరాజ్, శీరం లక్ష్మణప్రసాద్, పందిరి చంద్రశేఖర్, పొన్నగంటి రామారావు, తిప్పాని స్వరూప్, తుమ్ము కుమారి, ఇ%శీ%దన శ్రీనివాస్, పంపన వెంకటేశ్వరరావు, పాడిశెట్టి సుబ్రహ్మణ్యం, కదారి భవాని, పప్పు వీర కుమార్, పచారి నాగేశ్వరరావు, చిలుకోటి రామ్మోహనరావు, పంపన ఎర్రంప్రసాద్, శాగా సత్యలింగం, కొల్లి శివ నాగేశ్వరరావు, పందిరి చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.



# బలభద్రపురం సొసైటీ ప్రెసిడెంట్ గా నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి



నిజం చెపుతాం న్యూస్ న్యూస్,బిక్కవోలు ప్రతినిధిఆగస్టు:11 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ వ్యవసాయ పరపతి సంఘం ( పీఏసీఎస్ )చైర్మన్ గా తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ఎంపికయ్యారు.ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదివారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది.ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి , అనపర్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి , సొసైటీ చైర్మన్ గా నియమితులైన నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి కి,శుభాకాంక్షలు తెలియజేశారు. సుబ్బారెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ గా ఎంపికవ్వడం పట్ల బలభద్రపురం ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తంచేశారు,సోమవారం రామవరం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డిని సొసైటీ సభ్యులు గా నియమితులైన మండ సూర్యనారాయణరెడ్డి(తాపీ సూరిబాబు),సింగంపల్లి దేవుడులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బలభద్రపురం ఎన్డీయే కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికగా (పిజిఆర్ఎస్) కు 441 అర్జీలు





కాకినాడ, ఆగస్టు 11 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉ పాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 441అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల్లో నమోదైన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలన్నారు.పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరల మరల దరఖాస్తులు వచ్చే అంశాలపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శోభలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



జడ్చర్ల ఆగస్టు 11 (నిజం చెపుతాం)భక్తి, సేవ, అభివృద్ధి %–% మూడు మార్గాల్లో ముందుకు జడ్చర్ల నాయకత్వం జడ్చర్లను ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పంజడ్చర్ల నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యేశ్రావణమాస ఉత్సవాల సందర్భంగా జడ్చర్ల కేంద్రంలోని ప్రాచీన శ్రీ రంగనాయక స్వామి దేవాలయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కాల్వ రామ్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి , స్థానిక కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసై దేవుడికె శఠగోపం

**- 24 గంటల్లో దొంగతనం కేసు ఛేదించి నందుకు సిబ్బందిని అభినందించిన డీఎస్పీ హేమలత..**



ఆదోని ఆగస్టు 11 (హాట్ వే న్యూస్) చెడు వ్యసనాలకు బానిసలైన వారు ఏమి చేయడానికైనా వెనకాడరు అనడానికి ఇదో నిదర్శనం మనం ఏదైనా తప్పు చేస్తే దేవుడు క్షమించడని సాధారణంగా ప్రతి మనిషి భావిస్తుంటారు కానీ ఇక్కడ ఏకంగా దేవుడి సొమ్ములనే దొంగతనం చేసాడు ఓ పూజారి వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో వెలసిన శ్రీ వసిగేరప్ప తాత దేవాలయంలో సుమారు లక్షల రూపాయలు విలువ చేసే వెండి బంగారు ఆ భరణాలు. దొంగతనం జరిగాయి పోలీసులు తమదైన శైలిలో విచారణ చేసి అసలు దొంగ పూజారేనని తేల్చారు గుడి పూజారి కురువ గొర్రెల వసిగేరప్పను పోలీసులు అరెస్ట్ చేసి. సుమారు రూ.5,99,000 విలువైన 4.386 కిలోల వెండి, 10 గ్రాముల బంగారం ఆభరణాలను ఆయన నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. మట్కా ఆడి అప్పులు తీర్చడం కోసమే పూజారి ఈ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని డీఎస్పీ హేమలత తెలిపారు. ఆభరణాలను అమ్మేందుకు బళ్లారికి వెళ్తుండగా చాగి గ్రామం వద్ద పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. కేసును వేగంగా పరిష్కరించినందుకు తాలూకా సీఐ నల్లప్ప ను సిబ్బందిని డీఎస్పీ మర్రిపాటి హేమలత అబినందించారు

# ఊలపల్లి సొసైటీ చైర్ పర్సన్ గా తొండాపు నీరజ స్వాతి





తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... ఆగస్టు 11..నిజం చెపుతాం న్యూస్... బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామ సొసైటీ చైర్ పర్సన్ గా తొండాపు నీరజ స్వాతి సురేష్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. మెంబెర్లుగా కేతా సూరిబాబు, గేదెల అక్కులు నాయుడు నియమించబడ్డారని ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమ్య శివ, రామతారకం,అర్జున్, మద్దూరి బుజ్జి,పెద్ద బాబు, బోస్, కుమార్, కాసులమ్మ, గ్రామ పెద్దలు కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో సొసైటీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంశం వ్యక్తం చేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం ఆగస్టు 11, (నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అ ది, కా ం ు ల న ు ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన,ఆవునూరి పద్మ తమ ఇండ్లు శిథిలావస్థలో ఉ ందని తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా పీడీ హౌ సింగ్ కు రాస్తూ.. విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త రామన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పాలకుర్తి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు సర్వే నెంబర్ 503 లోని ప్రభుత్వ భూమిలో పంపు కట్టారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**-యూరియా బ్లాక్ మార్కెట్ ను నివారించాలి.**

**- రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి.**

**- బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు, సంతోష్.**



తొర్రూరు టౌన్ ఆగస్టు11(నిజం చెప్పుతాం రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఇది రాష్ట్ర ప్రభుత్వానికి అరిష్టమని రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి,బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు ,సంతోష్ ,బాలాజీ లు రైతులతో కలిసి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా షాపు ముందు రోడ్డుమీద ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో రైతులకు యూరియా అందించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు అన్నారు.యూరియా బ్లాక్ మార్కెటింగ్ ద్వారా అధిక ధరలకు ప్రైవేట్ షాపులు అమ్ముతున్నారని దీన్ని అధికారులు అరికట్టాలని వారు అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ప్రైవేటు షాపులు యూరియాను అమ్ముతున్నాయని, దీనిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో రైతుల జీవితాలు ఆగమవుతున్నాయని అన్నారు. షాపు నిర్వాహకులు యూరియాను ఇచ్చేటప్పుడు యూరియాతోపాటు గుళికలో లింకులు పెట్టి ఇస్తున్నారని రైతులు అనవసరంగా డబ్బులు పోగొట్టుకుంటున్నామని వాపుతున్నారు.రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాకన్నా, వీరన్న రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారులు వ

# వర్షం పడి రోడ్డు కి గుంతలు వాహనదారులకు తిప్పలు



జడ్చర్ల ఆగస్టు 11, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ ముందు రైల్వే గేటు పాత బజారుకు వెళ్లి తోవలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి మున్సిపల్ అధికారులు దయచేసి అక్కడ డస్ట్ పోసినట్టయితే బాగుంటుంది ఎంతో మంది వాహనాలకు ఇబ్బంది అవుతుంది పోయేటప్పుడు కింద పడుతున్నారు కొందరు ఎగ్జిట్ గుండా రివర్స్లో వస్తున్నారు ఆ వాటర్ వల్లన అందువలన వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి కావున మున్సిపాల్ అధికారులు వెంటనే అక్కడ డట్టు లాంటి ఏదైనా పోస్తే బాగుంటుందని పాత బజార్ కి వెళ్లే యువకులు ఆరోపిస్తున్నారు

# రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోండి...

**-వ్యవసాయ అధికారి రాంజీ.**



బయ్యారం:ఆగస్టు.11.(నిజం చెపుతాం)భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన వారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ తెలిపారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.రైతు బీమా లో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఈ నెల 12 తేదీ వరకు మాత్రమే ఉ ందన్నారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉ న్నవారికి మాత్రమే అర్హులు. ఈ తేది నుండి 14-08-1966 నుండి 14-08-2007 వరకు మధ్యలో జన్మించిన వారు మాత్రమే రైతు బీమా కీ అర్హులు అన్నారు..దీనికి కావలసిన ధృవ పత్రాలు,అప్లికేషన్ ఫారం, రైతు పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్, ప్రతి రైతు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించలన్నారు.

# చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు దొంగలు అరెస్ట్



తొర్రూరు ఆగస్టు 11(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లాతొర్రూరు మండలం మాటేడు గ్రామానికిసా చెందిన ముత్యం ప్రేమలీల పుస్తెలతాడు చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగలు చైన్ స్నాచింగ్ పాల్పడిన ఇద్దరు దొంగలు బైక్ పైన వెళ్తుండగా వెంబడించి గ్రామస్తులు బైకు రోడ్డు మీద పడేసి పొలాల్లో ఉరుకుతుండగా పట్టుకున్న గ్రామస్తులు సూర్యాపేట జిల్లా పోలుమల్లు వరకు దొంగలను వెంబడించి పట్టుకొని తొర్రూరు పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు.

# పర్వతగిరి హైస్కూల్‌లో జాతీయ కృమినాశక దినోత్సవం

**- విద్యార్థుల ఆరోగ్య రక్షణలో భాగంగా మాత్రల పంపిణీ**




– మెడికల్ ఆఫీసర్ డా. వి. ఉదయరాజ్,మూసా మహమ్మద్ ఆరోగ్య విస్తరణ అధికారి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 11(నిజం న్యూస్)పర్వతగిరి హైస్కూల్‌లో జాతీయ కృమినాశక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు, శరీరంలో కృములు వల్ల కలిగే సమస్యలను నివారించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డా. వి. ఉదయరాజ్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం ఎస్తరు, ఆశా వర్కర్ రమ . మూసా మహమ్మద్, ఆరోగ్య విస్తరణ అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పార్వతగిరి హాజరై విద్యార్థులకు కృమినాశక మాత్రల ప్రాధాన్యతను వివరించారు.అధికారులు విద్యార్థులకు కృమినాశక మాత్రలు పంపిణీ చేసి, వాటివల్ల రోగనిరోధక శక్తి పెరగడం, శరీర వికాసం మెరుగుపడడం, చదువులో ఏకాగ్రత పెరగడం వంటి ప్రయోజనాలను వివరించారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు





**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్నరైతులేఅదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉ ఒడడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరువ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు.ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉ ఒడి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో శ్రీ పరుష వేదీశ్వర స్వామి దేవాలయ గాలిగోపురం నిర్మాణానికి శ్రీకారం

**- గాలిగోపురం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల ఆగస్టు 11 (నిజం చెపుతాం)ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్న జడ్చర్ల శాసనసభ్యులుజడ్చర్ల మండలంలోని మీనాంబర గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ పరుష వేదీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గాలిగోపురం (ముఖద్వారం) నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం ఎమ్మెల్యే లింగాభిషేకం చేశారుఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని, గాలిగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, “ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతీ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాను” అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులుగోపాల్ ముదిరాజ్ పర్వతాలు ముదిరాజ్, రంగాచారి బుచ్చప్ప భానూరి శ్రీనివాసులు గుప్తా గ్రామ పెద్దలు, భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. మంత్రి సీతక్క.**





ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు.జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామనిమంత్రిబి పేర్కొన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ అంగన్వాడి కేంద్రంలో నులి పురుగుల దినోత్సవం నిర్వహించిన, సూపర్వైజర్ అంజలి



రామగుండం ఆగస్టు 11, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని,మోడల్ ఆదర్శ అంగన్వాడి కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని,ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సెక్టర్ సూపర్వైజర్ అంజలి మాట్లాడుతూ...నులి పురుగుల దినోత్సవం పురస్కరించుకొని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రంలో ఒక సంవత్సరం నుండి,19 సంవత్సరాల లోపు వారికి నులి పురుగుల నిర్మూలన కోసం నూలి పురుగుల మందులు వేయడం జరిగింది. అలాగే..ఈ నులి పురుగులు రాకుండా.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించడం జరిగింది.

# విద్యార్థుల ఆరోగ్యం - ప్రభుత్వ ప్రాధాన్యం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేతులమీదుగా నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



జడ్చర్ల ఆగస్టు 11, (నిజం చెపుతాం) పాఠశాలల్లో ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలువిద్యా రంగానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిడైనింగ్ హాల్, అదనపు గదుల నిర్మాణానికి కృషి %-% ఎమ్మెల్యే జడ్చర్ల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ పాఠశాల, ట్రిబుల్ ఐటీ కళాశాల మంజూరురాఖీ కట్టిన విద్యార్థులు ఎమ్మెల్యే భావోద్వేగంజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నేడు జడ్చర్ల మండలంలోని గంగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు స్వయంగా మాత్రలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్యం కాపాడటం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,పాఠశాలల్లో ఆరోగ్య పరిరక్షణకు ఈ తరహా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తామని,నట్టల వల్ల కలిగే సమస్యలు, వాటి నివారణపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థ పైన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యం అభ్యర్థన మేరకు డైనింగ్ హాల్, అదనపు గదుల నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు.ఇప్పటికే జడ్చర్ల నియోజకవర్గంలో పెద్దయిపల్లి దగ్గర ఇంటిగ్రేటెడ్ పాఠశాలనవోదయ పాఠశాలమంజూరు చేయించామని, అలాగే ట్రిబుల్ ఐటీ కళాశాల కూడా జడ్చర్ల సమీపంలో మంజూరు కావడం నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని అన్నారు.”గత ఎన్నికల్లో చెప్పినట్లుగానే, నేను విద్య మరియు వైద్యం రంగాలప ప్రత్యేక దృష్టి పెడుతున్నాను” అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.రక్షాబంధన్ సందర్భంగా నిన్న ఎక్కడికీ వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నానని, ఈరోజు విద్యార్థులు రాఖీ కట్టడం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో గంగాపూర్ గ్రామాన్ని ఒక రోల్ మోడల్‌గా తయారు చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,మండల విద్యాధికారి, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవం..తల్లి,బిడ్డ క్షేమం.



బయ్యారం:ఆగస్టు.11. (నిజం చెపుతాం)బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎన్.నవిత (25) అనే గర్భిణి 108 అంబులెన్స్ లో ప్రసవించింది. సోమవారం ఉదయం నవిత కు పురిటనొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 బయ్యారం సిబ్బంది ఈఎంటీ చందా గర్భిణిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి.వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు. అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ చందా, పైలట్ నెహ్రూ ను 108 జిల్లా మేనేజర్ బత్తిని మహేష్, ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్ అభినందించారు

# రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి.

**-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి.**
**-తమ్మిశెట్టి వెంకటపతి.**



బయ్యారం:ఆగస్ట.11.(నిజం చెపుతాం)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు.సోమవారం వారు మాట్లాడుతు ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గడపగడపకు వివరించాలని అన్నారు బిఆర్ఎస్ బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడంతోనే ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# తొర్రూరు పట్టణం రెండో వార్డులో నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు



తొర్రూరు టౌన్ ఆగస్టు11(నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణంలోని కొత్తగా పైపులైన్లు వేయడం జరుగుతుంది.కొత్తగా కాంట్రాక్టర్లకు పైపుల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు ఇప్పించి పాత పైపులైన్లు యధావిధిగా నడుస్తున్నా కూడా కాంట్రాక్టర్లకు ఇచ్చి పైప్ లైన్లు వేయమని చెప్పి ఆ కాంట్రాక్టర్లు పాత పైపులను డ్యామేజ్ చేసి కొత్తగా లైన్ తీసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. అదే క్రమంలో ప్రజలకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పైపులను వెంటనే కలెక్షన్ ఇస్తూ ప్రజలకు నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత పది రోజులుగా 2 వార్డులో పాటిమీద గుడి దగ్గర నల్ల నీళ్లు రాక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారు మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే నల్ల నీళ్ల పైప్ లైన్ కనెక్షన్ చేసి మంచినీటిని ఇవ్వాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం

తొర్రూరు ఆగస్టు 11(నిజం చెప్పుతాం) చర్లపాలెం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ఎం. బుచ్చయ్య , స్థానిక పి హెచ్ సి డాక్టర్, స్వాతి పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు రోజువారి కృత్యాలలో వారికి తెలియకుండానే ఎన్నో క్రిములు కడుపులోకి వెళ్తాయని అవి శారీరక ఎదుగుదలకు తోడ్పడకుండా ఉంటాయని కావున ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ టాబ్లెట్లను తప్పనిసరిగా ప్రతి ఒక్క విద్యార్థి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ తనుజ మేడం ఉపాధ్యాయ కార్యదర్శి ఎండీ.యాకూబ్ అలీ మరియూ కరుణాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి ,మల్లయ్య స్వర్ణలత ,కవిత, పద్మావతీ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు ఉపయోగ పడాలి..





**- రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

రామగుండం ఆగస్టు (11, నిజం న్యూస్)కమాన్ పూర్ మండలంలో.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం,సహకార బ్యాంకు బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు. రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కమాన్ పూర్ మండలంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని,79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని, కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,కమాన్ పూర్ మండలంలో సహకార బ్యాంకు బ్రాంచ్ ప్రారంభించిన సందర్భంగా రైతులకు సహకార సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో గత సంవత్సర కాలంలో రైతు సంక్షేమం దిశగా రాజీ లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు,కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు.పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు.రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు. కరీంనగర్ డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ, కమాన్ పూర్ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని, సహకారం బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారుకేంద్ర సహకార బ్యాంకులో 72 శాఖలు ఉంటే 32 భవనాలు నిర్మించుకోవడం జరిగిందని,సహకార సొసైటీ ద్వారా,కూడా భవనాలు బ్యాంకుకు అద్దె ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గతంలో 70కోట్ల నష్టం 400 కోట్ల వ్యాపారంతో ఉన్న సహకార బ్యాంకును నేడు 7200 కోట్ల వ్యాపారం,120 కోట్ల లాభాలతో నడిచేలా అభివృద్ధి చేశామని, ప్రతి సంవత్సరం కస్టమర్లకు వాటాదారులకు బోనస్ కూడా అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ.సురేష్, తహసిల్దార్,ఎంపిడిఓ, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో పాల్గొన్న, రామగుండం ఎమ్మెల్యే

రామగుండం ఆగస్టు 11, (నిజం న్యూస్ రామగుండంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమం సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు మార్గనిర్దేశం,సౌకర్యాల కల్పన లక్ష్యంగా..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉత్తమ శిక్షణా పథకాలలో ఒకటిగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో ముఖాముఖి చర్చ నిర్వహించారు.ఈ చర్చలో ఆయన మాట్లాడుతూ,సివిల్స్ పరీక్షలు భారత దేశంలో అత్యంత ప్రాముఖ్యమైన పోటీ పరీక్షలలో ఒకటి. అభ్యాసానికి సరైన దిశ,క్రమశిక్షణ,పట్టుదల ఉంటే ఎలాంటి పోటీని అయినా అధిగమించవచ్చు.ఈ అభయ హస్తం కార్యక్రమం ద్వారా,యువతకు ప్రేరణ కాకుండా,అత్యుత్తమ మార్గదర్శకత్వం, వనరులు అందుబాటులోకి వస్తాయి.అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా,విద్యార్థులు తమ లక్ష్యాన్ని మరింత స్పష్టంగా నిర్ణయించుకోవచ్చని, ప్రణాళికాబద్ధంగా అభ్యసించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, మెంటారింగ్ సహాయంగా ఉంటాయని



ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంతేకాకుండా,యువత భారత పరిపాలన వ్యవస్థలో భాగస్వాములు కావాలంటే,అలాంటి అవకాశాల కోసం కృషి చేయాలని,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చురుకుగా సమాధానాలు ఇస్తూ, స్వంత అనుభవాలను కూడా పంచుకున్నారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, విద్యార్థులు,కోచింగ్ సెంటర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ముఖ్యాంశాలు:కార్యక్రమానికి




ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరు..విద్యార్థులతో ముఖాముఖి చర్చసివిల్స్ పరీక్షల ప్రాముఖ్యతపై సూచనలుపట్టుదల,క్రమశిక్షణ, ప్రణాళికతో విజయ సాధనపై ఉద్దేశపూర్వక మార్గదర్శకత్వంఈ కార్యక్రమంలో.. సింగరేణి సి.ఎం.డి చెర్మెన్,మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు,పరువు హత్యలను నివారించాలి

**-పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ.**

బయ్యారం:ఆగస్టు.11.(నిజం చెపుతాం)పిఓడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అనేక కార్యక్రమాల గురించి చర్చించి,భవిష్యత్ నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశ అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర అధ్యక్షులు అనసూయ,ప్రధాన కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింస దౌర్జన్యాలు ,పరువు హత్యలు పెరిగిపోయాయని, కర్ణాటకలోని ధర్మస్థలలో వందలాది మహిళలను హత్యలు చేసిఖననం చేసిన విషయాలలో సత్యాలను వెలికి తీసి దోషులను శిక్షించాల్సిందిగా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.అడపాదడపా జరిగే




చిన్నా చితకా విషయాలపై గొంతు చించుకొనే సోకాల్డ్ హిందూ భక్తులు ధర్మస్థల దుర్మార్గంపై నోరు మెదపటం లేదన్నారు.దేశ చరిత్రలోనే మునుపెన్నడూ జరగనంతటి ఘోరం ధర్మస్థల ఘటన ద్వారా బయటపడినా ప్రభుత్వాలు తగిన విధంగా స్పందించటంలేదని అన్నారు. ధర్మస్థల అత్యాచారాలు,హత్యలపై సమగ్ర విచారణ జరిపి దోషులను బయటకు లాగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.మహిళల స్వయం నిర్ణయాధికార హక్కుపై వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని,ఈ విషయంలో మహిళలకు,కుటుంబాలకు అవగాహన కల్పించాలని కోరారు.బిజెపి ప్రభుత్వం హయాంలో వ్యవస్థీకృతమైన పితృస్వామిక భావజాలాన్ని వ్యతిరేకిస్తూ మహిళలను స్వేచ్ఛగా,స్వతంత్రంగా,ఆర్థిక స్వావలంబనతో జీవించే అవకాశాలను కల్పించాలని,భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ హక్కు,జీవించే హక్కులను పరిరక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జాతీయ అధ్యక్షులు జి.ఝాన్సీ,పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకులు ఊకే పద్మ, తిరుపతమ్మ, ఆర్. సీత, అనురాధ, ఎండి కవిత,నర్సమ్మ,లక్ష్మమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

**- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , తొర్రూరులో కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం..**

తొర్రూరు ఆగస్టు 11(నిజం చెప్పుతాం)తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు కోఆర్డినేటర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలతో సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకాన్ని ఎగరేయడానికి గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి స్థాయిలో సమైక్యంగా పని చేయాలి. వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి, ఒకే లక్ష్యం %-% కాంగ్రెస్ పార్టీ గెలుపు %-% కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.."తాటాకు చప్పులకు నేను భయపడను. ప్రజల ప్రేమ, మద్దతే నాకు బలం. ఎలాంటి అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయను. ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నా కృషి కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం గాంధీ-నెహ్రూ స్ఫూర్తి తో నా విలసమైన జీవితాన్ని అంకితం చేసుకున్నాను అని నాయకులకు, కార్యకర్తలకు, గుర్తు చేశారు..ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు, వార్డు కోఆర్డినేటర్లు తమ ప్రాంతాల వారీగా పార్టీ పరిస్థితులపై, బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. పార్టీ పట్ల కార్యకర్తల ఉత్సాహం చూసి సంతోషం వ్యక్తం చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి , "ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ సందేశం చేరేలా తలుపు తట్టి ప్రచారం చేయాలి. ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం స్థానిక స్థాయిలోనే కృషి చేయాలి" అని సూచించారు.కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు కోఆర్డినేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమావేశం అనంతరం కార్యకర్తలతో ఝాన్సి రాజేందర్ రెడ్డి స్నేహపూర్వకంగా మాట్లాడి, వారికి ఉత్సాహం నింపారు.



# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి, వినతి పత్రం



జడ్చర్ల ఆగస్టు 11 (నిజం చెపుతాం) గంగాపురం గ్రామంలో. సోమవారం. ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్‌లో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించవలసిన దరఖాస్తు.గంగాపురం గ్రామ ప్రజల తరఫున మా వినమ్ర అభ్యర్థన ఏమనగా %-% ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అన్యాయంగా, ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికే మళ్ళీ ఇళ్లు కేటాయించడం జరిగింది. ఈ చర్య వల్ల వాస్తవంగా ఇళ్లకు అర్హులైన, ఇళ్లు లేని పేద ప్రజలు నష్టపోతున్నారు.ఈ నేపథ్యంలో మా గ్రామంలోని రెండవ జాబితాలో ఉన్న, వాస్తవానికి ఇళ్ల లేని మరియు అర్హత కలిగిన వారికి మాత్రమే ఇళ్లు కేటాయించబడేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ఇళ్లు ఉన్న వారికి మళ్ళీ ఇళ్లు కేటాయించకూడదని మనవి.దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి, సబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, న్యాయమైన విధంగా ఇళ్లు లేని పేద ప్రజలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోగలరని కోరుతున్నాము.

# కే.ఎల్.మహేంద్ర 18 వ వర్ధంతి సభ ను జయప్రదం చేయండి




రామగుండం ఆగస్టు 11, (నిజం న్యూస్) ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం. సింగరేణి లో పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత,స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ అధ్యక్షులు,ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ అమరజీవి కామ్రేడ్ కే.ఎల్.మహేంద్ర 18 వ, వర్ధంతి సందర్భంగా.. ఆగస్టు12 న,ఉదయం 7 గంటలకు ఆర్జీ వన్ ఏరియా లోని గనులు,డిపార్ట్మెంట్ ల పై మరియు సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో వర్ధంతి సభ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో..ఏర్పాటు చేయనైనదని,సింగరేణి కార్మిక సోదరులు, సిపిఐ,ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని,జయప్రదం చేయాలని ఏఐటియుసి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**- అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్**



తొర్రూరు టౌన్ ఆగస్టు11 (నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో సోమవారం స్థానిక జమా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షులుగాఎండి మౌలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్మొహినోద్దీన్, సహాయ కోశాధికారిగా,%ణ%.చాంద్ పాషా, కమిటీ మెంబర్స్ ఎండి అబ్దుల్ గని ఎండి అమినుల్ ఇస్లాంఎండి ఎజాజ్ ఎండి యాకూబ్ ఎండి ఇమ్రాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దీన్ లు సంయుక్తంగా మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన మాతోటి ముస్లిం సోదరులందరికీ పేరు- పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలుపుతూ మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో శ్రీ పరుష వేదేశ్వర స్వామి దేవాలయ గాలిగోపురం నిర్మాణానికి శ్రీకారం

**- గాలిగోపురం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**







జడ్చర్ల ఆగస్టు 11 (నిజం చెపుతాం)ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్న జడ్చర్ల శాసనసభ్యులుజడ్చర్ల మండలంలోని మీనాంబర గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ పరుష వేదేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గాలిగోపురం (ముఖద్వారం) నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అనంతరం ఎమ్మెల్యే లింగాభిషేకం చేశారుఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని, గాలిగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న ప్రతీ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాను" అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులుగోపాల్ మదిరాజ్ పర్వతాలు ముదిరాజ్, రంగాచారి బుచ్చప్ప భానూరి శ్రీనివాసులు గుప్తా గ్రామ పెద్దలు, భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా ద్యాగటి హరీష్, బత్తుల రాజశేఖర్

**-నియామక పత్రాలు అందజేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



సోమాజిగూడ, ఆగస్టు 11(నిజం చెప్తాం) : ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ద్యాగటి హరీష్, బత్తుల రాజశేఖర్ లు నియమితులు అయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్ లో సోమవారం రోజున ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందజేశారు.రాష్ట్రం లో కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకపోవడంలో వారు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ప్రభుత్వం నుంచి అమలు అయ్యే ప్రతి పథకం ప్రజలకు నేరుగా, పారదర్శకంగా అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. తమపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించిన మొగుళ్ళ భద్రయ్య కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజన్ సాంబశివరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్, వరంగల్ సోషల్ మీడియా కన్వీనర్ ఆవునూరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉండరు... సమయపాలన పాటించరు

**- సమస్యల వలయంలో.. ప్రభుత్వ జూనియర్ కళాశాల...**

**- కళాశాలపై కలెక్టర్ దృష్టి పెట్టాలి...బిఎస్ ఎఫ్ ఐ..**




ఆగస్టు 11(నిజం చెపుతాంమండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ నందు శీలం సంతోష్ అధ్యక్షతన బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మండలం అధ్యక్షులు కొట్టే నవీన్ హాజరైయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాళాశాల సమస్యల వలయంలో ఉందని అన్నారు.విద్యార్థులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ కాలేజీలో పర్యటించి కాలేజీలో ఉన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. కాలేజీలో ఉన్న అధ్యాపకులు సగానికి పైగా ఎవరూ కూడా ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని స్థానికంగా ఉండడం లేదని ఇష్టానుసారంగా సమయపాలన పాటించకుండా వస్తున్నారని ఆయన అన్నారు. క్లాస్ రూమ్ లలో సెల్ ఫోన్లు మాట్లాడుతున్నారు. కళాశాల లోని అధ్యాపకులు గ్రూప్ లుగా ఏర్పడి గ్రూప్ రాజకీయాలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారాని అన్నారు. కాలేజీ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దట్టమైన పొదలు పెరగడం వల్ల విష సర్పాలు తిరుగుతున్నాయి. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పరిసరాలను శుభ్రం చేయించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సమయ పాలన పాటించాలన్నారు. లేనియెడల బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు ఎం ఎల్ నారాయణ నీలం సంతోష్ కట్ట రాజేష్ జంజీరాల సుజిత్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 12 (నిజం చెబుతాం)జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్‌లో కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్‌లోని ఎం పీ పీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను రజిత పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్లుగా చెప్పారు. ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు వనమాల, పాఠశాల హెచ్ ఎం. హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి తుమ్మల దేవి రెడ్డి,ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్,బాకారం అరుణ్, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నా

# ఇందిరా ఫర్టిలైటీ - ఐ వి ఫ్ సెంటర్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 12 (నిజం చెపుతాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పరిమల్ నగర్ దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా ఫర్టిలైట్లు"%ఉ% ఐ వి ఫ్ సెంటర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఈ సందర్భంగా నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరంగ్ అంకారి తిరుపతి గణపతి క్రాంతిర్యం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, లక్ష్మి నారాయణ పటేల్ ,కుమార స్వామి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఐసీఐసీఐ బాదుడు.. జోక్యం చేసుకోలేమన్న రిజర్వ్ బ్యాంక్

**- ఖాతాల్లో కనీస బ్యాలెన్స్‌పై ఆర్‌బిఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు**

**- నిర్ణయం తీసుకోవడం పూర్తిగా బ్యాంకుల స్వేచ్ఛకే వదిలేశామని స్పష్టీకరణ**

**- ఇది తమ నియంత్రణ పరిధిలోకి వచ్చే అంశం కాదన్న సంజయ్ మల్హోత్రా**

**- కొత్త ఖాతాదారులకు ఐసీఐసీఐ కనీస బ్యాలెన్స్‌ను భారీగా పెంపు**

**- నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదని హెచ్చరిక**

- బ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస సగటు బ్యాలెన్స్ (మినిమమ్ బ్యాలెన్స్) పరిమితిని నిర్ణయించుకునే స్వేచ్ఛ పూర్తిగా ఆయా బ్యాంకులకే ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ విషయం తమ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన తేల్చిచెప్పారు. దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ, కొత్త ఖాతాదారులకు కనీస బ్యాలెన్స్ పరిమితిని భారీగా పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.సోమవారం గుజరాత్‌లో జరిగిన ఒక ఆర్థిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త నిబంధనలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. "కనీస బ్యాలెన్స్‌ను ఎంత ఉంచాలనేది బ్యాంకుల విచక్షణకే వదిలేశాం. కొన్ని బ్యాంకులు ఈ పరిమితిని రూ. 10,000గా నిర్ణయిస్తే, మరికొన్ని రూ. 2,000గా ఉంచాయి. చాలా బ్యాంకులు ఈ నిబంధనను పూర్తిగా తొలగించాయి కూడా," అని ఆయన వివరించారుఐసీఐసీఐ కొత్త నిబంధనలు ఐసీఐసీఐ బ్యాంక్ జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం, ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారు భారీ మొత్తంలో కనీస సగటు బ్యాలెన్స్‌ను పాటించాల్సి ఉంటుంది.మెట్రో, పట్టణ ప్రాంతాల కస్టమర్లు నెలకు సగటున రూ. 50,000 నిర్వహించాలి.సెమీ-అర్బన్ (పట్టణాలకు సమీప ప్రాంతాలు) కస్టమర్లు రూ. 25,000 పాటించాలి.గ్రామీణ ప్రాంతాల వారు రూ. 10,000 కనీస బ్యాలెన్స్ కలిగి ఉండాలి.అయితే, పాత కస్టమర్లకు మునుపటి నిబంధనలే వర్తిస్తాయి. మెట్రో, పట్టణ ప్రాంతాల్లో రూ. 10,000, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ. 5,000గా పాత పరిమితులు కొనసాగుతాయి. కనీస బ్యాలెన్స్ పాటించని వారి నుంచి తగ్గిన మొత్తంలో 6% లేదా రూ. 500 (ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది) జరిమానాగా వసూలు చేస్తారు.